సంపుటం 11 సంచిక 61

Reg H No 45 Estd 1925

# గోలకొండ పత్రిక

10-3 1958 హైదరాబాదు సోమవారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ.

పేజీలు 7 నయాపైసలు

100817

### ఇండియాకు సాయం : రుమేనియా సంసిద్ధత

న్యూఢిల్లీ, మార్చి 9 భారతదేశంలో నూనె పరిశ్రమ అభివృద్ధికై తమ దేశ నిపుణులనుపంపి సాయపడడానికి రుమేనియా సంసిద్ధంగా ఉండగలదని నేడు ఎర్రకోటలో జరిగిన పౌరసన్మాన సభలో రుమేనియా ప్రధాని చివూ స్టోయికా ప్రకటించాడు ఆర్థిక సాంస్కృతిక వ్యవహారాల్లోను వ్యాపార రంగంలోను యిరు దేశాలమధ్య సాన్నిహిత్యం పెంపొందాలని ఆయన ఆశించాడు మధ్య ఐరోపాను అణ్వస్త్ర రహితంచేసి తక్షణమే నూక్లియర్ ఆయుధాల నిరోధానికి అగ్రనేతలు సంప్రదించాలన్న ప్రతిపాదననాతడు అంగీకరించాడు ఉత్తరకొరియానుండి వైనాసేనలు వైదొలగ లని ఆతడన్నాడు స్టోయికాకు ఒకదంతపు ఎలక్ట్రిక్ దీపస్తంభంబహూకరింపబడింది శ్రీఆర్ ఎన్ అగర్వాల్ సన్మానపత్రం సమర్పించారు

### ఒరిస్సా తీరంలో పాక్ జాలరుల బోట్లు!

కటక్ మార్చి 9

కొన్ని నెలలుగా పాకిస్థాన్ జాలరుల బోట్లు ఒరిస్సా తీర ప్రాంతంలోకి జొచ్చుకువచ్చి చట్టవిరుద్ధంగా చేపలను పట్టుకుంటున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది ఈవిషయం కేంద్రానికి తెలుపబడింది ప్రఖ్యాతమైన హిల్సా చేపలకోసం పాకిస్థాన్ జాలరులు బాలాసోర్ జిల్లాలోని చర్‌పుట్ వద్దకు వస్తున్నారట ఈ చేపల పరిశ్రమలో హక్కుభుక్తులు కాని ఒరిస్సా జాలరులు పాకిస్థాన్ వారి చట్టవిరుద్ధ ప్రవర్తనల్ని రాష్ట్ర దృష్టికి తెచ్చారు విచారణ కొనసాగుతున్నది (యు పి ఐ)

# ఒక శాంతిఖండంగా ఆసియా రాజ్యాలన్నింటి ఒప్పందం

## ఇంగ్లీషును యథాతథంగా ఉంచడానికి ఉద్యమం

### ప్రారంభించవలసినదిగా యువకులకు సి. ఆర్. పిలుపు

కలకత్తా మార్చి 9

కేంద్ర అధికారభాషగా ఇంగ్లీషును యథాతథంగా ఉంచుటకై యువకులను పోరాడవలసినదిగా సి రాజగోపాలాచారి పిలుపు ఇచ్చాడు హిందీని అధికారభాషగా స్వీకరించిన వ్రాస్తుతతరంవారు చాలా నష్టపడగలరని తమకు పూర్తి విశ్వాసం కలదని యువకులు ముందుకువచ్చి తమఆశేషణను తెలుపవలసిన సమయం ఆసన్నమైనదని అభిప్రాయపడినారు వీరు

ఇక్కడి వివిధ దక్షిణభారతసంస్థలు ఇచ్చిన సన్మానసందర్భంగా ప్రసంగిస్తూ వీరు పై విధంగా పేర్కొన్నారు హిందీవారులు ప్రచారంచేసే విడివిడి ఉద్దేశత్వాన్ని వ్యతిరేకించాలన్నారు ప్రజాస్వామ్యం దేశ ఐక్యత పేరుతో నష్టకరమైనవిధంగా వారు వ్యవహరిస్తున్నారని ఆక్షేపించారు

### క్షయవ్యాధి నివారణ కార్యక్రమం

ప్రభుత్వ పథకాలు

న్యూఢిల్లీ మార్చి 9

క్షయవ్యాధి నివారణ కార్యక్రమాన్ని జాతీయోద్యమంగా నిర్వహించాలని ప్రభుత్వం తలపెట్టిందా? అని ఇటవల రాజ్యసభలో శ్రీనవాబ్ సింగ్ చౌహాన్ అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ డి పి కర్మార్కర్ సమాధానంగా క్రింది ప్రకటన చేశారు

'క్షయవ్యాధి వచ్చే సూచనలున్న జనాభా కంతకూ 1961వ సంవత్సరంలోగా వ్యాధినిరోధక టీకాలు వేయాలని ఉద్దేశించబడింది ఇందుకు ప్రణాళికలో 25 లక్షల రూపాయలు మొత్తం కేటాయించ బడింది

రాష్ట్రాలకి వచ్చే సబ్సిడీ క్రింది విధముగా ఉంటుంది

1 ఈ కార్యక్రమాన్ని నిర్ణీతకాలములోపూర్తిచేసేందుకుఅవసరంగానియమించబడే ఆఫీసర్లూ, సిబ్బంది జీతభత్యాలలో సగం మొత్తాన్ని కేంద్రం సబ్సిడీగా ఇస్తుంది

2 బి సి జి ఆఫీసర్లనూ బృంద నాయకులనూ, తర్ఫీదు చేసేందుకుగాను ఒక్కొక్కరికి రెండు వందల రూపాయల చొప్పున సబ్సిడీ ఇవ్వబడుతుంది

3 బి సి జి టీకాలపొడిని ఉత్పత్తి చేసేందుకు మద్రాసులో గిండీ పరిశోధనాలయంలో సాధన సౌకర్యాలు సమకూర్చబడతాయి ఇందుకు 30 లక్షల రూపాయలు వ్యయం కాగలదని అంచనా వేయబడింది

కొత్తగా రెండువందల క్షయవ్యాధి చికిత్సా శాలలను నెలకొల్పడానికి ఇప్పుడు పనిచేస్తున్న వంద చికిత్సాశాలల పనిపాటవాన్ని పెంపొందించడానికి ద్వితీయ పరిణామాలాలంలో 127 1/2 లక్షల రూపాయలు కేటాయించబడింది

15 ప్రదర్శన శిక్షణ కేంద్రాలు కూడా నెలకొల్పబడతాయి క్షయవ్యాధి నివారణ రంగంలో పనిచేసే వారికి యీ కేంద్రాలలో తర్ఫీదు ఇవ్వబడుతుంది ఇందుకు రెండవ పంచవర్ష పరిణామాలకలో 36 లక్షల రూపాయల సొమ్ము ప్రత్యేకించబడింది

### సివిల్ పెన్షనర్ల కన్వెన్షన్

మార్చి 15న లేడీ హైదరీ క్లబ్‌లో

హైదరాబాదు, మార్చి 9

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సివిల్ పెన్షనర్ల కన్వెన్షన్ మార్చి 15వ తేదీ ఉదయం పదిగంటలకు బషీర్‌బాగ్‌లోని లేడీ హైదరీ క్లబ్ ప్రొఫెసర్ కేశవ అయ్యంగార్ అధ్యక్షతన జరుగుతుంది ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ఈ కన్వెన్షన్‌ప్రారంభిస్తారు

### కాంగ్రెస్ నిర్మాణ కార్యకర్తల సభ

మార్చి 19 న గాంధీభవన్‌లో

హైదరాబాద్ మార్చి 9

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్మాణ కార్యకర్తల సమావేశం గాంధీభవన్‌లో మార్చి 19 న సాయంత్రం 3 గంటలకు జరుగుతుంది అందు నిర్మాణ కార్యక్రమాన్ని పెంపొందించేందుకు పద్ధతులు విధానాలు చర్చింపబడుతవి అఖిలభారతరచనాత్మకకార్య సమితి కార్యదర్శి కె పి మాధవన్ నాయర్ ఈ సమావేశంలో ప్రసంగిస్తారు

### పోస్టు యిన్సెన్సివ్ బ్లాకులు

హైదరాబాద్, మార్చి 9

1955-56 సంవత్సరం సీరీస్ కు చెందిన 17 కమ్యూనిటీ అభివృద్ధి బ్లాకులు 31-3-1958 తో తమ కార్యక్రమాన్ని పూర్తిచేసి 1-4-58 నుండి పోస్టుయిన్సెన్సివ్ దశలోప్రవేశిస్తున్నవి వీటిలో నూజివీడు జమ్మలమడుగు, ఆలూరు, భీమడోలు, మీర్జాపురం బ్లాకులు కొంచెం పెద్దవి అందువల్ల ప్రభుత్వం వాటిని దిగువ చూపిన విధంగా 2 బ్లాకులుగా విభాగించింది ఈ విభాగం పోస్టుయిన్సెన్సివ్ దశలో అమల్లోకి వస్తుంది

నూజివీడు బ్లాకును నూజివీడు ముసునూరుగా' జమ్మలమడుగు బ్లాకును జమ్మలమడుగు, ముద్దనూరుగా ఆలూరు, బ్లాకును ఆలూరు ఆస్పారిగా భీమడోలు బ్లాకును భీమడోలు దెందులూరుగా, మీర్జాపురం బ్లాకును మీర్జాపురం ఆసీరాబాద్‌గా

1-4-1958 నుండి 17 కమ్యూనిటీ అభివృద్ధి బ్లాకులు 22 పోస్టు యిన్సెన్సివ్ బ్లాకులుగా మార్చబడాలని ప్రభుత్వం ఆదేశించింది

### వర్తులాకారపు రెక్కలుండే గ్లైయిడర్ విమానం

మాస్కోలో పరిశీలన

మాస్కో, మార్చి 9

వర్తులాకారముగల రెక్కలు ఉండే గ్లైయిడర్ విమానపు నరికొత్త నమూనాను మాస్కోలో పరిశీలించి చూస్తున్నారు ఈగ్లైయిడర్ కు ఉండే వర్తులాకారపు రెక్కల వ్యాసము 5అడుగుల కన్న మించి ఉండదు ఇంత తక్కువ బోటు నాక్రమించగల విమానపు రెక్కలు ఇంతవరకు లేనేలేవు

## రష్యా ప్రతిపాదన

### కలోనియల్ రాజ్యాల సైనిక కీలక స్థావరాలుగా వినియోగం కాకుండా ఉండేందుకు సూచన

మాస్కో, మార్చి 9

మొత్తం ఆసియాఖండం అంతటా అణ్వస్త్రాలుగాని, రాకెట్ ఆయుధాలుగాని లేకుండాచేసి అది ఒక సంపూర్ణ శాంతి ఖండంగా ఏర్పాటు చేయడం అత్యవసరమని సోవియట్ ప్రభుత్వం నిన్ననొక ప్రతిపాదన గావించింది ఇందుకై ఆసియాలోని అన్ని రాజ్యాలతో ఒకసంయుక్త రక్షణ ఒప్పందం జరగడం ఒకమార్గంగా రష్యా సూచించింది.

మంగళవారంనుండి మనిలాలో 'సీటో' మంత్రిమండలి సమావేశంప్రారంభంకానున్న సందర్భంగాసోవియట్ రష్యా యీ ప్రతిపాదన కావించింది

ఆసియాలోని అన్ని రాజ్యాలూ కలిసి ఒక శాంతి ఖండాన్ని ఏర్పాటు చేసుకోగలవు అలా చేసుకోవాలి కూడా ఈ శాంతిఖండంలో అణ్వస్త్రములుగాని రాకెట్ ఆయుధాలుగాని కావుండబోదు అని రష్యాప్రకటనలోఉంది టాస్‌ద్వారా యీ ప్రకటన నిన్న వెల్లడింపబడింది

మనిలా సభలో కాలనీలుగల రాజ్యాలవారు ఆసియా దేశాల్లో అణ్వస్త్రాలను రాకెట్లను కేంద్రీకరించదలుస్తూ ప్రతిపాదనకు ఆటంకిస్తున్నారని మాస్కో ప్రకటనలో కలదు అమెరికా తన కీలక సైనిక స్థావరాలను వరుసగా పెంపొందించదలుస్తున్నదని కూడా అందున్నది ఆసియా, ఆగ్నేయాసియా రాజ్యాల అంతరంగిక వ్యవహారాల్లో ప్రమేయముకల్గించుకోడానికి కలనియల్ రాజ్యాలు సీటోను ఒక సాకుగా ఉపయోగించుకుంటున్నాయని రష్యా పేర్కొన్నది

కాగా అంతర్జాతీయ పరిస్థితిని బాగుపరచడానికి ఆసియారాజ్యాలు అన్నీ కలిసి శాంతి ఒప్పందం జరుపుకోడం ముఖ్యమని రష్యా సూచించింది (యు పి ఐ)

### కేంద్ర ప్రభుత్వోద్యోగులకు హిందీ శిక్షణ

న్యూఢిల్లీ, మార్చి 9

ప్రస్తుతం 22 వేల మంది కేంద్ర ఉద్యోగులు హిందీ భాష నేర్చుకుంటున్నారు 1955 అక్టోబరులో 2500 మంది మాత్రమే హిందీని అభ్యసించేవారు కేంద్ర ప్రభుత్వ హోంశాఖ కేంద్రోద్యోగులకు కార్యాలయపు పనివేళలందే హిందీని నేర్పించే బాధ్యత స్వీకరించినందున యీసంఖ్య పెరిగింది

ఈ కార్యక్రమం ప్రకారం 1961-62 నాటికి మూడు లక్షల ఉద్యోగులు హిందీ నేర్వగలరు

### ఖమ్మంలో పట్టాభికి పౌరసన్మానం

మునిసిపాలిటీ సభ్యుల విధుల వివరణ

ఖమ్మం, మార్చి 9

మాజీ మధ్యప్రదేశ్ గవర్నర్ డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు ఇటీవల ఖమ్మం విచ్చేసినప్పుడు ఖమ్మం పట్టణ మునిసిపాలిటీ వారికి స్వాగతపత్రం సమర్పించినది- పట్టణ మునిసిపాలిటీ చైర్మెన్ చిర్రావూరి లక్ష్మీనరసయ్య వీరినుపుష్పమాలాలంకృతుని చేశారు తేనీటి విందు జరిపారు

డాక్టర్ పట్టాభి తమకు సమర్పింపబడిన స్వాగత పత్రానికి సమాధానమిస్తూ మునిసిపల్ కమిటీ సభ్యులు మూడు విషయాల ప్రధానంగా పాటించాలన్నారు అవి మునిసిపాలిటీ సమావేశాలు క్రమంతప్పకుండా జరుగు కావడం, ఎజండాలోని విషయాల బాగా పరిశీలించడం సభ్యాన్ని మాట్లాడటం మునిసిపాలిటీ సమావేశాలు తరచుగా కోరంలేక వాయిదా పడుతుంటాయి ఏసభ్యుడైనా ఏవైనా వ్యయానికి సంబంధించిన ప్రతిపాదనలు చేసేప్పుడు దానికితగ్గ రాబడిని చూపే మార్గాల గూడా వివరించాలి మునిసిపాలిటీలు ఏ యే పారిశుద్ధ్య సూత్రాల అనుసరించాలోగూడావివరించారువీరు

### శ్రీ అల్లూరి ఆరోగ్యం

హైదరాబాద్, మార్చి 9

ప్రస్తుతంఖైరగడ్డ టి బి ఆస్పత్రిలో ఇన్‌పేషెంట్‌గా చికిత్స పొందుచున్న అల్లూరి సత్యనారాయణ రాజు ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శిఆరోగ్యాన్ని పుంజుకుంటున్నారు

వీరు త్వరలో ఆస్పత్రినుండి డిశ్చార్జి చేయబడగలరని తెలుస్తున్నది

### రిక్రూటింగ్ పర్యటన

హైదరాబాద్ మార్చి 9

సికింద్రాబాదులోని ఆర్మీ స్టేషన్ రిక్రూటింగ్ ఆఫీసర్ కెప్టెన్ భగవాన్ సింగ్ పర్యటన కార్యక్రమం వివరాలు ఈదిగువ ఇవ్వబడుచున్నాయి -

1958 మార్చి 14 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు హోమ్నాబాద్ 15వ తేదీ మకాం 16వ తేదీ ఉదయం 9-15 గం సదాశివపేట, 17వ తేదీ సాయంత్రం 5-55 గం నారాయణ ఖేడ్, 19వ తేదీ ఉదయం 11గంటలకు ఎల్లారెడ్డి 20వ తేదీ సాయంత్రం 6-30 గం మెదక్ 22 వ తేదీ ఉదయం 10-గం గం వాడియారం, 22 వ తేదీ రాత్రి 1-15 గం సికింద్రాబాదు

## తెలంగాణ వారికి జరుగుతున్న అన్యాయాల తక్షణ నిరోధం

### తెలంగాణ మహాసభ తీర్మానం

పెద్దమనుషుల ఒప్పందం ప్రాతిపదికగా ప్రభుత్వమూ, ప్రాంతీయ కమిటీ వ్యవహరించాలని అభ్యర్థన

హైదరాబాద్, మార్చి 9

పన్నుల సమీకరణ పద్ధతి, ఉద్యోగాల వ్యవహారం, పాఠశాలలు కళాశాలల్లో ప్రవేశం, కొత్త విద్యావ్యవస్థల స్థాపన మున్నగు అంశాల్లో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాలను నిర్లక్ష్యాన్ని తొలగించడానికి తక్షణమే చర్యలు తీసుకోవలసిదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తెలంగాణ మహాసభ నేడు తీర్మానించింది

తెలంగాణ ప్రజల హక్కుల్ని పరిరక్షిస్తూ ఆంధ్ర-తెలంగాణ ప్రాంతాల సమైక్యంవల్ల ఉత్పన్నమయ్యే సమస్యల్ని పరిష్కరించేందుకు రాజకీయ పక్షమేయంలేని సర్వపక్ష కమిటీ నేడు ఏర్పాటు చేయబడిందికూడా

నిన్న నేడు జరిగిన కార్యక్రమాలతో తెలంగాణ మహాసభ కార్యక్రమాలు ముగిశాయి

నేడేర్పాటయిన రాజకీయ పక్షమేయంలేని అఖిలపక్ష కమిటికి శ్రీ హరిశ్చంద్ర హెడా (ఎం పి) కన్వీనర్, ఇందులో డా॥ రాజబహద్దర్ గౌడ్ (ఎం పి) ఎస్ వెంకటస్వామి బోగారెడ్డి జయాచారి గోవింద సింగ్ లోజ్జం నరసిమ్లు ఉన్నారు, ఈ కమిటీవారు వివిధ రాజకీయ పక్షాలవారిని వర్గాలవారిని కలిసి ఒక సమైక్య కమిటీ నిర్మాణానికి పూనుకోవాలి

ఆంధ్రప్రాంత ప్రజలకు సౌభ్రాతృపూర్వకమైన శుభాకాంక్షల్ని అందజేస్తూ, ఉభయప్రాంతాల ప్రజల ప్రయోజనాలమధ్య సంఘర్షణ ఏర్పడవలసిన అవసరంలేదనీ తాము కూడా ఆంధ్ర ప్రాంత అభివృద్ధిని కాంక్షించేవారమేననీ తెలంగాణ మహాసభ ఒక తీర్మానం చేసింది ఆంధ్రప్రదేశ్ అవతరణతో సాధించబడగలదనుకున్న హార్దిక విలీనీకరణ సాధ్యపడనందుకు యీ మహాసభ విచారాన్ని వెల్లడించిందికూడా అధికారములో ఉన్న ఆంధ్రప్రాంతంవారు తామేదో చాలా గొప్పవారమని భావించడము దానితోపాటు దిగువపదవుల్లోఉన్న తెలంగాణవారి ఆంధ్రప్రాంతంవారి ప్రవర్తనకు కినిసి బాధపడవలసిరావడం రాజ్యాలం హార్దిక విలీనీకరణకు అభ్యంతరంగా నిలిచిందనీ, కాగా యీ పద్ధతి తొలిగేందుకు ప్రభుత్వం, ప్రజాసంస్థలూ పని చేయాలనీ తీర్మానంలో వివరించబడింది.

తెలంగాణ ప్రాంతీయ కమిటిని ఏర్పాటుచేస్తూ ప్రకటించినందుకు ఆనందనలు తెలుపుతూ ఆ కమిటీ కార్యరంగంలోకి ప్రవేశించవలెనని కలిగేందుకు నియమ నిబంధనావళి తయారుకు అవసరం జరుగుతున్నందుకు విచారం వెల్లడించబడిందికూడా ఈ ప్రాంతీయ కమిటీ ధైర్యంగా తెలంగాణ ప్రజలకు జరిగిన అన్యాయాల్ని గురించిపోరాడి ఇవ్వబడిన వాగ్దానాలు పరిరక్షింపబడేట్లు చూడగలదని తీర్మానంద్వారా ఆశించబడింది ఇప్పటివరకూ ఆంధ్ర తెలంగాణ నాయకుల మధ్య జరిగిన పెద్ద మనుషుల ఒప్పందం నిర్లక్ష్యము చేయబడుతూ వచ్చిందనీ కాని ఇకపై ఆ ఒప్పందాన్ని అనుసరిస్తూ ప్రభుత్వం పనిచేస్తుందని ప్రకటన జరుగాలనీ ప్రాంతీయ కమిటీకూడా ఆ ఒప్పందం ఆధారంగా పనిచేయాలనీ మరోతీర్మానం చేశారు

ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలలో ఉన్న పరిపాలనా విభాగాన్ని పరిశీలించి రెంటి సమీకరణానికి అలాగే ఉద్యోగుల జీతభత్యాల స్కేళ్ళ సమీకరణానికి అనువైన పరిస్థితులను సూచించేందుకు విడివిడిగా రెండు సమితులను వేయాలనికూడా తెలంగాణ మహాసభ అభ్యర్థించింది (యుపి ఐ)

### గద్వాల తాలూకారు.లక్ష తక్కావీబుణం

రైతుల తోడ్పాటుకై ప్రభుత్వ చర్య

గద్వాల మార్చి 9

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గద్వాల తాలూకాకు గత తక్కావి అప్పులుగా ఒక లక్షరూపాయల ఎద్దులను వ్యవసాయ పరికరాలను విత్తనాలను కొనుక్కొనేందుకు మంజూరు చేసినది

గత సంవత్సరం గద్వాలలో సరిగా వర్షాలు కురువలేదు ఈఆర్థిక సంవత్సరం ముగియకముందే రైతులకు తక్కావీ అప్పుల పంపిణీ చేయాల్సినదిగా ఆదేశింప బడినది

### రాజమండ్రి బెంచికోర్టు

హైదరాబాదు మార్చి 9

మొదటి తరగతి మేజస్ట్రేటు సర్వసాధారణాధికారాలతో శ్రీయుతులు యన్ శేషగిరిరావు వి వి సుబ్బారావుగార్లు రాజమండ్రి బెంచికోర్టు సభ్యులుగా నియమితులయినారు

శివ తరగతి మేజస్ట్రేటు అధికారాలతో శ్రీయుతులు ఉప్పు సూర్యారావు, జి వెంకటరత్నం, బాబా మొహిద్దీన్ కె అచ్యుత రామయ్య శ్రీమతి ఉండవల్లి లక్ష్మీసుబ్బారావు గార్లు ఆదేశోర్టు సభ్యులుగా నియమితులయినారు

## పాఠ్య గ్రంథాల జాతీయీకరణ

### ప్రభుత్వ విధానానికి కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ ఆమోదం

హైదరాబాద్ మార్చి 9

పాఠ్య గ్రంథాల జాతీయం చేసే ప్రభుత్వ విధానాన్ని కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నేడు ఏకగ్రీవంగా ఆమోదించినది

ప్రభుత్వం ఈ జాతీయీకరణ స్కీమును అంచెల వారీగా ప్రవేశపెట్ట ఉద్దేశిస్తున్నది వచ్చే సంవత్సరం ప్రాథమిక స్థాయి తెలుగు పాఠ్య గ్రంథాలు జాతీయం చేయబడగలవు ఈ పుస్తకాల అచ్చువేయడం ప్రభుత్వ ముద్రణాలయంలోనే జరుగుతుంది

ముద్రింపవలసిన పాఠ్య ప్రతులు సిద్ధంచేయుటకు ప్రఖ్యాత రచయితలచే వివిధ కమిటీలు ఏర్పాటుచేయబడినవి సరసమైన ధరలలో నాణ్యమైన పుస్తకాల అందచేయడానికే ప్రభుత్వం ఈ జాతీయీకరణను ప్రారంభించినదని ఒక ప్రభుత్వ ప్రతినిధి స్పష్టంచేశాడు

### ఖమ్మం తాలూకా కాంగ్రెస్

నూతన కార్యవర్గం

ఖమ్మం మార్చి 9

ఖమ్మం తాలూకా కాంగ్రెస్ ఎన్నికలు జరిగి ఈ దిగువవారు ఎన్నుకోబడినారు అధ్యక్షులు వల్లంపల్లి రామచంద్రయ్యఉపాధ్యక్షులునాగండ్ల భద్రయ్య చింతల రాములు కార్యదర్శులు కోట పున్నయ్య ఎస్ ఉపేంద్రయ్య సభ్యులు వి నరసింహారావు కె కోటేశ్వరరావు పొట్ల వీరయ్య, పెండ్యాల యజ్ఞ నారాయణ మరో ఐదుగురు కోశాధికారి దండ పుల్లయ్య

### గద్వాలకు విద్యుచ్ఛక్తి

మంత్రి బెఫి చే ప్రారంభోత్సవం

గద్వాల మార్చి 9

ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి బెవి నరసింగరావు ఇక్కడ విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవంచేశారు

ఈ సందర్భంలో జరిగిన సభలో పి పుల్లారెడ్డి నాగప్ప గారలు ప్రసంగించారు మంత్రి నరసింగరావుగారు గూడా మాట్లాడుతూ ఈ సంవత్సరం రాజోలిబండ ప్రాజెక్టునుండి పది వేల ఎకరాలకు సరిపడే నీరు వదలబడగలదన్నారు

### ఏలూరులోని శ్రీ కృష్ణా జూట్ మిల్ కార్మికుల సంఘం 1926

సంపు భారత ట్రేడ్ యూనియన్ చట్టంలోని 28 వ సెక్షన్ క్రింద పేర్కొన్న విధంగా వార్షిక నివేదికలు పంపనందున తన అస్తిత్వాన్ని కోల్పోయింది సదరు సంఘం రిజిస్ట్రేషన్ రద్దు పరచడమైనది

## బూడిదపోసిన పన్నీరవుతున్న మున్సిపాల్టీ వ్యయం

### శ్రీబ్రహ్మానందరెడ్డి హెచ్చరిక: అధికధన సహాయాలతై ఛైర్మన్ల ఛేంబర్ తీర్మానాలు

హైదరాబాద్, మార్చి 9

రైల్వే రేట్లమీద విధించిన పన్ను ద్వారా వసూలయ్యే మొత్తంలోంచి కొంత భాగం స్థానిక సంస్థలకు పంచి ఇవ్వాలిందిగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల్ని కోరుతూ, ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీ అధ్యక్షుల ఛేంబర్ సర్వసభ్య సమావేశంలో నేడు తీర్మానింపబడింది

మున్సిపాలిటీల్లోఉండి ఈమధ్యమానివేయబడిన శ్రమాపరిహారం కూడా తిరిగి చెల్లించాలనీ, మోటారువాహనముల పన్ను వసూళ్ళనుకూడా స్థానిక సంస్థలకు పంచివ్వాల్సిందనీ ప్రభుత్వాన్ని కోరుతూ యీ ఛేంబర్ వారు యిలా తీర్మానించారు

వృత్తులు, వ్యాపారాలు, ఉద్యోగాలు మున్నగువాటిపై స్థానిక సంస్థలకు పన్నులు విధించే అధికారమిస్తూ రాజ్యాంగంలోని 276 వ సూత్రాన్ని సవరించాల్సిందిగా కూడా ఈ ఛేంబర్ కోరింది రు 50వరకూ యీపన్నులు విధించే అవకాశాన్ని యీ తీర్మానంలో కోరారు మున్సిపల్ నివార్ల లోపలఉండే రివెన్యూ పిడబ్ల్యు డి హైవేస్ మున్నగు శాఖల భూములన్నికూడా స్థానిక సంస్థల అధీనంలో ఉంచేట్లు ఉత్తర్వులివ్వాలని రాష్ట్రప్రభుత్వాన్ని యీ ఛేంబర్ అభ్యర్థించింది

మున్సిపల్ కౌన్సిళ్ళ క్రింద అన్ని ఉద్యోగ నియామకాలూ మున్సిపాలిటీలే జరుపవలిసియ్యేట్లు మున్సిపాల్టీల చట్టాన్ని పబ్లిక్ హెల్తుచట్టాన్ని సవరించాలనీ మున్సిపాల్టీలనేనిరోదపుపన్ను వసూలుచేయనివ్వాలనీ, నీటి సప్లయి డ్రైనేజిపథకాలకు ఋణాల మంజూరీలోఅత్యధిక ప్రాధాన్యంకల్పించాలనీ కూడా తీర్మానాలు కావించబడ్డాయి

నేడు జరిగిన యీ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చైర్మన్ల ఛేంబర్ సమావేశంలో 25 మున్సిపాల్టీలవారుపాల్గొన్నారు శ్రీ ఎ సి సుబ్బారెడ్డి (ఎం ఎల్ ఏ) అధ్యక్షత వహించారు

ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఉభయ ప్రాంతాల సమీకృత పంచాయత్ నిబంధనలు ప్రజాభిప్రాయ సేకరణకై మే నెలలో ప్రకటింపబడగలవనీ తెలిపారు మున్సిపాల్టీల పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించాల్సినఅవశ్యకత నాయన ఉద్బోధించారు ఆదాయంలో సగభాగం ప్రజారోగ్యం కోసం ఖర్చుచేస్తున్నారేగాని మున్సిపాల్టీ ప్రాంతాల్లో ప్రయోజనమేమీ కలుగకపోగా ఎక్కడచూసినా మురికి తాండవిస్తూ పారిశుద్ధ్యం దూరమై పోతున్నదని ఇదివిచారించవలసిన అంశమనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు ప్రతి విషయంలోను దొంగ సామగ్రి వాడకం అవినీతి పాల్పడడం సర్వసామాన్యమైందనీ దీన్నిపూర్తిగా నిరోధించాలనీఆయన హెచ్చరించారు

మున్సిపల్ కౌన్సిళ్ల కాలవ్యవధిని మూడేళ్ళనుండి ఐదేళ్ళకు పెంచాల్సిందిగా కోరుతూ మరో తీర్మానాన్ని ఛేంబర్ వారు కావించారు

(యు పి ఐ)

### పులిని చంపితే బహుమతి

హైదరాబాద్, మార్చి 9

ఖమ్మం జిల్లా పాల్వంచ తాలూకా దమ్మాపేటవద్ద రంగవారిగూడ సమీప ప్రాంతాలలో ఒక పులి మనుషులను చంపుతున్నది యిద్దరు వ్యక్తులు పులి వాతబడినారు ఈ పులిని చంపినవారికి రు 25 లు బహుమానం యివ్వబడగలదని అటవీ శాఖ చీఫ్ ఇన్‌స్పెక్టరు ప్రకటించారు పులిని చంపిన తేదీ లగాయతు 3 నెలలలోగా తిరిగి పులి మరణాలు సంభవించకూడదు పులిని చంపినందుకు నిదర్శనంగా పులి చర్మాన్ని తెచ్చియివ్వాలి సదరు చర్మము ప్రభుత్వ ఆస్తిగా పరిగణింపబడగలదు.

## నగరాల్లో ధాన్యసహకార సంఘాల స్థాపన

### అధికధరల సమస్య, దళారీవ్యాపారపు ఇబ్బందితొలగడానికి శ్రీ తిమ్మారెడ్డి సూచన

హైదరాబాద్ మార్చి 9

సరసధరలకు బియ్యం ఇతర కాయధాన్యాలను సప్లయిచేయడానికి పూనుకోగల సహకార సంఘాల్ని బస్తీల్లోనగరాల్లోను కొనుగోలుదార్లు స్థాపించుకుంటే తప్ప ధాన్యాల అధిక ధరల సమస్య పరిష్కారంకాదని నేడు విలేఖరుల గోష్ఠిలో వ్యవసాయ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి సూచించారు

ప్రజల్లో కలిసి పనిచేస్తుండే ట్రేడ్ యూనియన్లు యితర శిక్షిత వ్యవస్థలు ఇటువంటి ధాన్య సహకార సంఘాల్ని నిర్మించి వాటిద్వారా రైతునుండి నేరుగా ధాన్యంకొని తమతమ వారికి సప్లయిచేయడంవల్ల మధ్యవర్తుల దళారీ వ్యాపారం పూర్తిగా నిరోధింపబడగలదని శ్రీతిమ్మారెడ్డిఅన్నారు రైతుకు ఇచ్చేధరకు, కొనుగోలుదారుకు అమ్మేధరకు చాల తేడా ఉందంటూ శ్రీ తిమ్మారెడ్డి హైద్రాబాద్‌లో ధాన్యం టోకు వ్యాపారసుడు యావత్తు వ్యాపారాన్ని గుప్పిట్లో పెట్టుకొని చిల్లర వర్తకులకు ధాన్యంఅందేలోగా బస్తాకు 5 నుండి 7 రూపాయలవరకూ లాభం లాగుతున్నాడని అభిప్రాయం వెల్లడించారు ఇందువల్ల వేధరలు పెరిగిపోయాయని ఆయన అన్నారు అందువల్ల ప్రజలు సహకార సంఘాలు స్థాపించుకుంటే ప్రభుత్వం ధనసహాయం చేసి ఇతర రకాల సాయపడి పనిచేస్తుందన్నారు ఈసందర్భంలోఆయన మద్రాసులోని ట్రిప్లికేన్ సహకార సంఘాన్నిఉదాహరించిఅరికెయూరు జిల్లా రైతుల నుండి నేరుగా 60 వేలబస్తాలధాన్యంకొని సమర్థవంతంగా నిర్వహించిందనిఅన్నారు

అనేక ట్రేడ్ యూనియన్లవారు వ్యవస్థలవారు తనవద్దనువచ్చి ధరలు హెచ్చుగా ఉంటున్నాయ్ పిర్యాదు చేసినప్పుడు ఎవరైనా యీ సహకార సంఘాలుపెట్టి నిర్వహించవలసిందిగా తాను సూచించానని కాని ఎవరూ ముందుకు రాలేదనీ వ్యవసాయమంత్రి పేర్కొన్నారు ధరలు హెచ్చుగా ఉన్నాయని విచారించడంకన్న ఆదోళన చెందడంకన్న నగరంలోని ట్రేడ్ యూనియన్లు ఆహార ధాన్య సహకార సంఘాల్ని ఏర్పాటుచేయడం మేలని ఆయన సూచించారు

# ఆధార విద్యాలయ కార్యకలాపములు-

## వాని మనస్తత్వ శాస్త్రాధారములు

శ్రీయు. సత్యనారాయణ చౌదరి

పూజ్య బాపూజీ ఆధ్వర్యమున నడిచి మనము స్వతంత్రుల మైతిమి దేశ స్వాతంత్ర్య మందుకొనిన పిదప, ఇక మిగిలినది జీవ స్వాతంత్ర్యము మాత్రమే దీని నెట్లు సాధింతుము మన పనిపాటలచేత నెట్లు సాధింపజేతుము. ఇవియే మన ప్రశ్నలు అందుకుకూడా ఆ మహాత్ముడే దారి జూపియున్నాడు ఒకటి శ్రేయోరాజ్య స్థాపన, రెండు నయీ తాలీం అనగా నవీన విద్య

గాంధీజీ ఆశయాల కనుగుణ్యంగా ప్రజాస్వామిక పద్ధతిపై మన రాజ్యాంగమును అభ్యుదయ లక్ష్యములతో రచించుకొని, దేశమును సర్వ సత్తాక ప్రజాస్వామిక గణరాజ్యంగా నవతరించుకొంటిమి నెహ్రూ పండితుని ఆధ్వర్యమున దేశము శరవేగమున శ్రేయోరాజ్య స్థాపనకు దగుబాటల నెన్నుకొంటిమి పంచవర్ష ప్రణాళికల నమలుపరుచుకొనుచుంటిమి సమాజ వికాస, జాతీయ వికాస కేంద్రములు వెలసినవి అవి గ్రామ ప్రజల పూర్తి సహకారముతో శరవేగముతో ప్రజల జీవన ప్రమాణము పెంపొందించుటకును, వారి జీవితము సౌఖ్యవంతము సౌభాగ్య వంతము జేయుటకు నిర్విరామ కృషి సల్పుచున్నవి ఈ కృషి ఫలించవలెననిన మనమెల్లరము కుల, మత, జాతి విచక్షణ లేకుండా అందు పాల్గొనవలసియున్నది బుద్ధిజీవులకు, శ్రమ జీవులకుగల అంతరము సమసిపోవలసి యున్నది నేటి బిడ్డలే రాబోవు కాలమున పాలకులు కనుక, వారి నెల్లరను దేశమాత సేవకై సిద్ధం చేయవలసి యున్నది అందుకై మన విద్యా విధానమును తగు విధముగా నవరించుకొనవలసి యున్నది

ఏ విద్యయైనను ఆ జాతి మనుగడకు వలయు అలవాట్లు, వైఖరులు, నైపుణ్యములు, విజ్ఞానము ప్రసాదించునదిగా యుండవలయును అది శిశువునకిచ్చు విద్య, వానిని సంఘమునందొక ఉత్పాదక శక్తిగల సభ్యుడగుటకును, స్వీయ జీవిత నిర్వహణమునకేగాక, యావత్సంఘ సౌభాగ్యమునకుగూడ శ్రమించు బుద్ధిమంతునిగా తయారు చేయునదై యుండవలయును మన జాతి లక్షణములెవి? ధర్మము, న్యాయము అహింస కావున జాతి సంస్కృతిననుసరించి ధర్మము, న్యాయము, అహింస అన్యోన్య సహకారము, వస్తూత్పాదక కృషి, మానవ వ్యక్తిత్వము నెడ గౌరవము, శ్రమయన్నా శ్రమజీవులన్నా, గౌరవాదరణలను పెంపొందించు విద్యా విధానమే మనకై మన పెద్దలు తలంచిన శ్రేయోరాజ్య స్థాపనకు అవసరమగుచున్నది

ఇట్టి విద్యకే గాంధీజీ బేసిక్ విద్య అని నామమిడిరి దీనికి వార్ధా విద్య యని నవీన విద్య అని పునాది విద్య అని ప్రాతిపదిక విద్య అని యితర పేరులున్నవి జీవితము కొరకు జీవనముద్వారా జీవితమంతటిలోను జ్ఞానసముపార్జన కనుకూలించు విద్య యగుటచే నిజముగా దీనిని జీవిత విద్యయనుట మేలు దీనినిజతత్వము క్రియయగుటచే క్రియాత్మక విద్య యనికూడా చెప్పుదుము

క్రియయే దీనికి బీజము, క్రియ నుండే కార్యానుభవము, కలుగును కార్యానుభవము నుండి భాషానుభవము, భాషానుభవము నుండి విజ్ఞానుభవము, విజ్ఞానుభవము నుండి కళానుభవము, కళానుభవము నుండి ఆనందానుభవము, ఆనందానుభవము నుండి పారవశ్యతాస్థితి లోబడినచో బ్రహ్మైక్యతతోబాటు బ్రహ్మానందము కలుగును కార్యాచరణచే విషయ విజ్ఞానము నుండి హేతువాదానుభవముతో విజ్ఞానము కలుగును కాబట్టి విషయ విజ్ఞానము, విజ్ఞానము, ఒకటిగావు విజ్ఞానము నుండి అనంతమైన ప్రేమజనించును ప్రేమయేదైవము, దైవమే ప్రేమమూర్తి

లోకస్థితి కూడా సృష్టి, స్థితి లయములమీద ఆధారపడియున్నది లోకస్థితియే మానవుని స్థితికూడాయైయున్నది మానవునికి సృష్టి సహజమగు కర్మ అందులకు దైవమిచ్చిన ప్రత్యేక ప్రసాదము మన హస్తములు ఇవి కర్మేంద్రియములగుటచే వీటి ద్వారా కర్మచేయు భాగ్యము ఒక్క మానవునికే లభించినది ఆ చేయు కర్మ సుకర్మయగుచో, లోకము సుఖించుచున్నది అయ్యది దుష్కర్మయగుచో లోకము దుఃఖించుచున్నది కావున, క్రియా నిర్వహణములో గమనిక, హేతువాదము, యెల్లవేళల నవనరమగుచున్నవి చేతికి వెనుక కన్ను, కంటికి వెనుక మెదడు, మెదడునకు వెనుక హృదయము, హృదయమునకు వెనుక హృదయసీమ నధివసించి యున్న దైవము సారథ్యము వహించవలసి యున్నది ఈ ఐదును, నమ్మి శ్రితములైననాడు మానవుడు చేయు క్రియకు పూర్తి ఫలితము లభించుచున్నది

ఈసమ్మేళనమునకేగాంధీజీ క్రియాత్మక విద్య నుద్దేశించిరి ఇట్టి క్రియల బాహ్యనిర్బంధకములు గాక, బిడ్డల ఆత్మ ప్రేరితములగుచో, యిక చెప్పవలసినది లేదు వారు కౌతుకముతో నిండిన మనస్సుతో, పరవళ్లు త్రొక్కు హృదయంతో విరతి నెరుగని స్థితిలో, సహజము, నిర్మాణ యుక్తము పగుపద్ధతిని కృషినల్పుదురు వాంఛనీయములగు సదలవాటులను, వైఖరులను, అదర్శముల నార్జింతురు మహాత్ము డాశించిన శారీరక, మానసిక, హృదయ శక్తుల వికాసముతో వారు సర్వతోముఖముగా వికాసము నందుదురు

ఇట్టి విద్య, మచ్చుకు తునకైన, నేటి మన ప్రాథకాలపు బడులలో గాన్పించునా లేదనియే చెప్పవలసి యుండును అయ్యది యధార్థజీవన వాహినులతో నెట్టి సంబంధమునులేక, దినదినము మారిపోవుచున్న పరిస్థితుల కనుగుణముగా వర్తించు నేర్పును లేక, తమ కార్యక్రమమును విదేశీయులిచ్చిన రీతిని కొనసాగించుచున్నది స్వీయ బాధ్యతానిర్వహణము నందేగాక, సాంఘిక, సాముదాయక, కార్యక్రమమందు పాల్గొనుటలో సమర్థులై సంఘమునందుత్పాదక శక్తి యుక్తులును, ఉపయుక్తులునగు సభ్యులుగా పరిణమించునట్లు వ్యక్తులకది శిక్షనివ్వలేదు అందు విద్యావంతుడైన శిశువుకన్న తలిదండ్రులకే గాక, తరతరములనుండి వాతనురించుచున్న వృత్తికిగూడ దూరమగుచున్నాడు దానిదృక్పథము విజాతీయమగుటచే, అందు తయారగు విద్యార్థులు తమ దేశమందు తాచే విదేశీయులవలె వర్తించు దుస్థితియేర్పడినది వారి దేశమువారికి క్రొత్తగ నడిపించినది స్వతంత్రదేశమున తెలివిగల పౌరుని స్థానము బడయవలెనను లక్ష్యముతో నావిధాన మేర్పడలేదు అందువలననే, దాని స్థానమున నెక్కువ నిర్మాణ యుక్తమును, మానుషమునైన సర్వజనినమగు విద్యావ్యాప్తికి, భారత జాతియ ప్రతిభ కనుకూలమగు నవీన విద్యను గాంధీజీ ప్రవేశ పెట్టిరి పసిపిల్లలుగా నున్నప్పుడు వారుచేసెడి ప్రతిపనియు ఆడెడు ప్రతి ఆట, పాడెడు ప్రతి పాట నృజాత్మకములుగా నుండును వాటిలోకొంత లయమయినను, అనగా హరించినను, సృష్టి భాగమే యెక్కువగానగలను కొంత లయమునకు సంబంధించిన ఏడ్పు వినబడినను, సంతోషపు నవ్వులు, కేకలు మన మెక్కువగా వినుచుందుము సహజేచ్ఛతో కూడిన విరతినెరుగని యీ క్రియా రూపక కలాపమును గాంధీజీ ముఖ్యముగా నెంచిరి విద్యలో సాహకముగా వాటిని ప్రవేశపెట్టిరి ప్రయోగములద్వారా వార్ధాలో ప్రదర్శించిరి నయీ తాలీం సంఘమును సృష్టించిరి మన పెద్దలందరు అయ్యది భారతావని కవసరమనిరి వివిధ దేశ విద్యావేత్తలందరు మొత్తము ప్రపంచమునకే అది లాభమనిరి మనస్తత్వ శాస్త్రవేత్తలందరు జ్ఞానేంద్రియముల ద్వారా కలుగు అనుభవములే సకల జ్ఞానమున కాధారమనిరి మూర్తిమత్వములగు అనుభవములపై ఆలోచనలు ఆధారపడనిచో అవి వాస్తవికతను గోల్పోవుననిరి కొందరు మూర్తిమత్వములేని ఉపాధ్యాయుని శుష్కోపదేశములు వినుటకు, పుస్తకముల నుండి వారి కర్థముకాని వ్యర్థ పదజాలముతో నిరర్థక సాహచర్య మనుభవించుటకు, గదిలో నొకమూల శిశువును గూర్చుండబెట్టి నిర్బంధించుట, వారిని చాంసించుటయే యగునని మరికొందరు సెలయేరు గ్రామ సామీప్యమున ప్రవహించుచుండ, గదిలో నడుంకు సెలయేటికి సంబంధము చెప్పలేక దేశ పటములతో పోరాడు ఉపాధ్యాయుల నెందరనో మనము జూచుచున్నాము అందుకే, అంతర్బహిర్కృతి, బహిర్ప్రకృతి శక్తుల సహచర్య మేర్పరచి, పనిచేయుట ద్వారా శిశువు జ్ఞానమును బడయవలెనని యందరందురు ఏదో యొక రూపమున శారీరక శ్రమతో గూడిన క్రియలు విద్యార్జనకు వాహకముగ నెన్నుకొంటిమి

ఈ శారీరక శ్రమ యేరూపమును దాల్చవలెను- అను ప్రశ్న ఉదయించును మనది వ్యావసాయక దేశమగుటచే ఈ కృషి సంఘముయొక్క ప్రాథమికావసరములను తీర్చునదిగా నుండవలయును తినుటకు తిండి, కట్టుకొనుటకు బట్ట, తలదాచుకొనుటకు ఇల్లు, ప్రతియొక్కరికి అవసరము అందు వలన తోటపని, వ్యవసాయము, వడ్రంగము, గోపోషణ, కుటీర పరిశ్రమలలో నేవేకొన్ని వడుకుల, వాహకముగ నేర్పడినవి అన్నిటికంటె తేలికయైనది, ఖర్చు తక్కువైనది చిన్న బిడ్డల కందుబాటులోనున్నది, వారి నైపుణ్యముల పెంచునది, శాంతికి మౌనమునకు దారిజూపునది, కుదు, ఎడమ చేతులకు మూలుకు కంటికి సాహచర్యము కల్పించి ఏకాగ్రతను నృష్టించునది బడి బయటను, బడిలోను, అభ్యసించుట, కనుగువగునది తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభముచే కూర్చునది బట్టకొరత తీర్చునది వ్యవసాయము మీద ఆధారపడునది వడ్రంగముతో సంబంధముగలది అందు లభించు ప్రత్తివిత్తులతో గోపోషణకనుకూలించునది, దేహవైఖరులను, ఆసనముల నలవరచునదియైన వడుకు పరిశ్రమ అన్ని పారశాలలలోను ఏర్పాటు చేయబడినది మూలవృత్తిలోని విద్యాబోధనా వకాశముల నెల్లనీవిద్య సమాజ సన్నివేశములద్వారా శిశువులునున్నట్టుగ గ్రహించుట కేర్పాటైనది గ్రామపరిశ్రమలే బడిలో నెలకొనియున్నందున, బడికి గ్రామమునకు సన్నిహిత సంబంధమేర్పడినది పారిశ్రామికముగ నభివృద్ధి జెందుచున్న గ్రామీణ ప్రజానీకమునకు పారశాల యొక కర్మాగారముగ లభించు రోజు త్వరలోరానున్నదని యాశింతును

ఈ క్రియలు వ్యక్తిగతముగను, సమష్టిగనుకూడ నిర్వహించుట కనుకూలించును ఇందు సమష్టి ఉద్యమము లెన్నియోనున్నవి వాటిద్వారా బిడ్డలుచూపు ప్రత్యక్ష ఫలితముల కంటె, వారు పొందు పరోక్ష ఫలితములే గణనీయము ఈ ఉద్యమము నడిపించుటలో పిల్లల కార్యాచరణ విధానము, దాని నిర్వహణము, తదాచరణఫలితనిర్ణయము, తత్ఫలితముల యుల్లేఖనము, సమస్తము విద్యార్థుల స్వీయ చింతనకే వదలుటవలన వారిలో శాస్త్రీయ దృక్పథము, శ్రమ, సహకారేచ్ఛ, సహనము, శాంతి, మైత్రి ప్రేమ మొదలగు అభ్యుదయ లక్ష్యముల నంకురింపజేయుటకే ఉద్యమ పద్ధతి సహాయపడుచున్నది ఇవియే సాధనవల్ల అలవాటుగ రూపొందించబడుటచే, వ్యక్తి యొక్క మూర్తిమత్వము సర్వతోముఖ వికాసము నందుచున్నది

కాని వృత్తిని కేంద్రముగ బెట్టినంతనే, అపారమగు జ్ఞానము అంతటిని సమన్వయపరచు సదవకాశము లభించలేదు అందువలన, జౌతిక పరిసరమును, సాంఘికోపరిసరమును గూడ నవీన విద్యకు కేంద్రములుగ నెన్నుకొంటిమి ఈ మూడింటి సహాయముచే క్రియాత్మక విద్యలో నిక సమన్వయపరచజాలని అంశము లేదని గుర్తించితిమి

ఇట్టి క్రియలన్నియు 1 శౌచ్య, ఆరోగ్య జీవితము బిడ్డలకలవర్చుటకు, 2 వైజ్ఞానిక కార్యక్రమాల్లో నుశిక్షితులుగా జేసి కళోపాసకులుగను, కళాకారులుగను దొనర్చుటకు, 3 సక్రమమగు పౌరధర్మములన్నింటిలో నైపుణ్యములను సంపాదించి, నిజమగు పౌరుడుగను, పురంధ్రిగను తయారగుటకు, 4 ప్రధాన పరిశ్రమల నేదేని నేర్చుటకు, 5 స్వావలంబులుగా తయారగుటకు బిడ్డల కెంతయు ననుకూలించుచున్నది ఇవి విధములు -

1 నృజనాత్మ కానుభవములతో గూడిన క్రియలు- ప్రొడక్టివ్ యాక్టివిటీస్- ఇచ్చట జరుగునదంతయు సృష్టియే, బిడ్డడు తన మనస్సునందు దాగియున్న భావనలనుగుర్తుముగా యేదోవొక మూర్తిపదార్థమును తీసికొని, దానికి రూపురేఖల తీర్చిదిద్దుచుండును ఉపయోగించు పదార్థము బంకమట్టి కావచ్చును లేక కాగితపు గుజ్జు, ప్రత్తి, దూది, కొయ్య ముక్క, లోహపు తునుక, వీటిలో నేదైనను కావచ్చును సృష్టించిన వస్తువు, బొమ్మ, నూలు, ఇల్లు, మడి, లేక వండిన కూర, పండించిన పంట వాటికి ఉండవలసిన నలక్షణములన్నియు కలిగియున్న, బిడ్డడు పొందు యానందమునకు అంతము లేదు అతనిలో జనించు సంతోషము, ధైర్యము, తిరిగి తిరిగి అద్దానినే సృష్టించవలెనను కుతూహలము, ఆత్మ విశ్వాసము అతడొక్కడే అర్థము చేసికొనగలడు తృప్తినొందగలడు, ఆనందించగలడు ఇతరులకవి అసూహ్యములు తయారయిన వస్తువు ఎంత చిన్నదైనను, ఎంతటి స్వల్పఖరీదు అయినను, బిడ్డలలో పొడగాంచుచున్న పరోక్ష ఫలితములకు మనము విలువ కట్టలేము

2 ఆనందానుభవముతో కూడిన క్రియలు- కన్స్యూమర్ యాక్టివిటీస్- ఇవి విద్యార్థి చే సృష్టింపబడినవిగావు ఇతరులచేతనో, ప్రకృతిమాత చేతనో నిర్మితములైనవి విద్యార్థులు వీటిని పరిశీలించి ఆనందము చెందుటకు, అట్టి ఆనందముద్వారా బిడ్డలలో దాగియున్న నృజనాత్మక శక్తులనుత్తేజపరచుటకు యీక్రియలు ఉద్దేశింపబడినవి పూర్వము ఒక విద్యార్థి చిత్రవస్తు ప్రదర్శనశాలకేగెను అందలి ఉద్యానవన దృశ్యమును దెల్పు తైలవర్ణచిత్రము అతని నాకర్షించెనట అతడల్లి 2 గంటల సేపు తిలకించెను అతనిలో దాగియున్న కవితాశక్తులు పెల్లుబికి, పద్యములను రచించుదమనక అతనికి శాంతిలేకపోయెనని చదివియున్నాము ఇట్టి క్రియలు నమాజ విజ్ఞానమును బిడ్డలకందజేయుట కుద్దేశింపబడినవి తన జాతి పూర్వపు ఔన్నత్యమును తిలకించుటకనుకూలించును; తన విధిని తాను పాలించుటకాయత్తునిగజేయును అవి పర్యవేక్షణలు, సందర్శనములు, విహారములు యాత్రలు అని నాల్గు రకములుగ విభజించనగును ఇవి పల్లెటూరి బడులకు, పట్టణ బడులకును ముఖ్యము వీటి ద్వారా అరణ్యప్రదేశములలోని జీవితము, సముద్ర పాంత జీవనము, పల్లెటూరి జీవితము పట్టణ జీవితము, వీటి అన్యోన్య సహకారావశ్యకతబిడ్డలు చక్కగా గుర్తింతురు

3 సమస్యలకు సమాధానముల నరయుటకేర్పడిన క్రియలు- మన జీవితమంతయు సమస్యలతో నిండియున్నది ఇట్లే నవీన విద్యాలయములతోగూడ ఇచ్చట నిద్రలేచినది మొదలు రాత్రి పడువరకు బిడ్డలు యేదోయొక క్రియలో నిమగ్నులైయుందురు గనుక, ఇచ్చట అన్నియుసమస్యలే వాటికి వారే శాస్త్రీయ దృక్పథముతో శోధించి సమాధానముల నరయుదురు ఈ సమస్యలు ప్రకృతి విద్యకు సంబంధించినది కావచ్చును లేక క్రమశిక్ష, వ్యక్తుల ప్రవర్తనా సమస్య, మరి యేదేని ఉద్యమ నిర్వహణములోని స్వల్పమని దలంచిన భాగం కావచ్చును సమాధానముల నరయునప్పుడు లేదా లోపములను పూరించునప్పుడు సాచివ్యము, వ్యక్తిచింతన జట్టుచింతన, సమయస్ఫూర్తి సహకారేచ్ఛ, పట్టుదల, విసుగును దాటించగల అహంకృతి సహజాతోద్రేకము, అన్నియు బిడ్డలనావరించి వారినికార్యసాఫల్యతకు గొనిపోవును జయముతోపాటు వారుపొందు సంతోషము, ఆత్మ విశ్వాసము, చింతనానుమానముల వికాసము వర్ధింపవలసినదౌను

4 మూలవృత్తికి సంబంధించిన క్రియలు - దైవమిచ్చిన హస్తములతో విద్యార్థి తానెన్నుకొనిన వృత్తినొకదాని నభ్యసించును ఇది ఉద్దేశపూర్వకమగుటచే, విద్యార్థి తనశక్తి యుక్తుల నన్నింటినివినియోగించి, మనమాతని నుండి ఆసించిన వైఖరులను అలవాట్లను, భావోద్రేకములను, నైపుణ్యములను స్వావలంబనకుదగు బలమునుచేకూర్చుకొనుచున్నాడు క్రియలీవిధముగ నుండును తోట పని, వ్యవసాయము ప్రత్తి పరిశ్రమలోని అన్నిదశలు - వడంగం - గృహనిర్మాణము మొదలగునవి

5 శౌచ్య, ఆరోగ్య, పారిశుద్ధ్య క్రియలు - ఇవి స్వీయ శుచికి, పరిసరముల శుచికి, గ్రామ పారిశుద్ధ్యమునకు సంబంధించి యుండును యీ క్రియల నిర్వహణము ద్వారా విద్యార్థులు ఆరోగ్యవంతమగు శరీరమును మనస్సును, హృయము నభివృద్ధి చేసుకొనుచున్నారు ఆరోగ్య పారిశుద్ధ్యములలో నరియగు అలవాట్లను రూపొందించు కొనుచున్నారు సంఘ పారిశుద్ధ్యములో నిర్దుష్టమగు జ్ఞానమును బడయుచున్నారు ప్రథమ చికిత్సాజ్ఞానము నందుచున్నారు స్థానికముగా అస్పత్రియున్నచో వైద్యుని కండగనిల్చి గ్రామారోగ్య విషయములలో నైపుణ్యముల సంపాదించుచున్నారు కంపోస్టు ఎరువులను తయారుచేయుచున్నారు ఇందు క్రియలు స్వీయ శుచి, పారశుచి, ఆరోగ్యపు భార్యలు- మంచినీటిబావుల శుచి, చెరువుల శుచి, రోడ్లశుచి, మలమూత్రి విసర్జనడొడ్లు, ఎరువు గుంటలు, చీపుళ్ళు మొదలగు పరికరముల తయారీ

6 పారశీకణ క్రియలు - ఇవిప్రజాస్వామిక జీవనాదర్శములందు సుస్థిరమగు విశ్వాసమునుబెంపొందించును కలసిమెలసి జీవించుటకు వలయు అలవాట్లను, నైపుణ్యములనొనంగును ఓటు విలువను గుర్తింపజేయును సామూహిక జీవితమునకై అవసరమని తెలిసినప్పుడే వారు పూర్వాలోచనలు చదువుదురు, వ్రాయుదురు సమాచారము కొరకో, సంతోషముకొరకో లేక కేవలము భాషాభివృద్ధి కొరకో మొత్తంమీద నేదో యొక లక్ష్యము మనస్సునందిడుకొనియే వారు పుస్తక పఠనము జేయుదురు దీనితోపాటు, ప్రామాణిక గ్రంథమునుండి వారికి పద్య, గద్య భాగములు కొన్ని యేర్పాటు చేయుదురు వీటిని నమూనాలుగ గ్రహించి, వారి నిత్య కృత్యములయిన పై చెప్పబడిన కార్యక్రమములలోనెల్ల వారు పొందు చిత్తోద్రేకములకు భావనలకు, భావములకు, అనుభూతులకు తగు పదజాలమునేరికొందురు ఇందలి క్రియలిట్లుండును: దినచర్య పుస్తకములు. సంగ్రహ వార్తాప్రకటనములు- ప్రకటనలు, లేఖల, ఆహ్వాన పత్రములు, వేలము నోటీసులు, ఉత్తేజకరమగు ప్రసంగములు, ప్రార్థనలు, జాతీయ గీతములు, జానపద గేయములు బృందగానము, జండా వందనము, జట్టు నాయకుల నివేదికలు, మంత్రుల నివేదికలు, విహారపు రిపోర్టులు, తోట పని దినచర్య పుస్తకము, క్రాంతి క్రియల నివేదికలు, శిశువుల గంధాలయము

అన్ని లక్షణములతో నమ్మిశ్రితమైన క్రియాత్మక విద్య యెల్లరకు అవశ్యము ఆచరణీయము బీద భారతములోని బిడ్డలకందరకు ఉచితముగ విద్య గరపుటకిది యొక్కటియే మార్గము ఇది లౌకిక విద్యతోబాటు, ఆధ్యాత్మిక విద్యకుగూడ, త్రోవ ఇంపు హింసయన్నది లేదు. అంతయునహింసామయమైయున్నది పరపీడనమునకిందు తావు లేదు అంతటను, అన్నింటను అన్ని క్రియలలోనుఅనంతసహకారముతోనిది కూడుకొన్నది, ఇందు దురాశకు, దుఃఖమునకు, తావు లేదు ఇయ్యది స్వాంబవలనకు, సమత్వమునకు దారి అందుపలన సుఖమునకు, ధర్మమునకు ద్వారం ఏ క్రియ జూచినను స్వేచ్ఛాయుతమైనది పరదాన్యమునకు చోటే లేదు స్వేచ్ఛా స్వాతంత్ర్యములకు పుట్టినిల్లు

ఇట్టి నిర్మాణాత్మకమగు క్రియాత్మక విద్యకు శ్రోతలెల్లరు తోడ్పడెదరుగాక

(ఆల్ ఇండియా రేడియో సౌజన్యంతో)

# రానున్న తరములో దృశ్యకళలు

శ్రీ దామెర్ల వెంకటరావు

దృశ్య కళలు కళా ప్రపంచములో సాంఘికాభివృద్ధి రీత్యా బహుప్రధానస్థానం అలంకరిస్తాయి కళ్లకు సొంపు, చెవికి ఇంపు, హృదయానికి రంజకం ప్రధాన కళాలక్షణాలుకదా, ఇంద్రియాలలో కన్ను చాలా ముఖ్యమైనది గ్రహింపుకు అతి సులువైన సాధనమూ కూడాను కళ్ళతోచూచి గ్రహించేది ఎంతో స్పష్టంగా తెలియడమేకాకుండా స్ఫుటంగా మనస్సుకు హత్తుకుంటాయి అందుచేత అంటికి యింపు నొసగే కళలు మానవ జీవితములో వ్యక్తి ప్రయోజనానికేకాక సాంఘికాభ్యున్నతికికూడా బహుసన్నిహితంగా తోడ్పడుతాయి

శిల్పం, ప్రస్తర శిల్పం, చిత్రలేఖనం, అలంకార చేతి పరిశ్రమలు, నృత్యం, నాటక ప్రదర్శనం, విచిత్ర వేష ప్రదర్శనం, తోలు బొమ్మల, బొమ్మలాటలు, ఛాయానాటకం (నీడల ఆట) మొదలైన దృశ్య కళలన్నీ అనాది నిద్దంగా అన్ని కాలాలలోను, అన్ని దేశాలలోను, ప్రజాజీవనాన్ని ఉత్తేజపరిచాయి ప్రత్యేకించి మన దేశంలో వీటికిఎప్పుడూ ప్రధానస్థానమే ఉంటూ వచ్చింది జనసామాన్యాన్ని సులువుగా ఉత్సాహపరిచేవి, అర్థమయేవీ, యీ కళలు భాషాభేదంలేక సర్వమానవ లోకాన్ని కలియగట్టేవీ యీ కళలే

ఆబాల గోపాలమూ మనోతంబనం గొలిపే సహజశక్తి యీ దృశ్య కళలలోనున్నది ఈ కళా ప్రయోజనానుభవం పొందడానికి వయో భేదంలేదు భాషాపరిజ్ఞానం అవసరంలేదు విద్యావేత్తలు కానక్కరలేదు కాస్త అక్షరజ్ఞానంకూడా అవసరంలేదు; అందుకే యీ కళలు అంత విశ్వవ్యాప్తమయిన వయాయి అందులోనూ, ప్రజాస్వామ్యం ప్రబలమయి, ఎక్కువ తక్కువలు పాటించకుండా ప్రజయావన్మందీ విజ్ఞానవంతులుకావాలి అనందం పంచుకోవాలి అన్న ఈ యుగములో దృశ్య కళలకు మరీ విశిష్ట స్థానం వచ్చింది రాబోయే తరంలో యీ సాంఘిక సామ్యత స్థిరపడి అన్ని కళలూ జనబాహుళ్యానికి అందుబాటులో వుండవలసిన అవసరము మరింతగా కలగడం తప్పదు

జనసామాన్యానికి ధారాళంగా కళాప్రయోజనాల నందజేసే సాంప్రదాయం మన దేశంలో ప్రాచీనకాలం నుండీ వుంది ఆ సాంప్రదాయమే మున్ముందు యింకా బలపడుతుంది దేవాలయాలూ, పుణ్యక్షేత్రాలూ, నిర్మించి, వాటిని ప్రస్తర కళా విశేషములతోను, శిల్పంతోను, చిత్రాలతోను, కళామయం చేసి, యుగయుగాలుగా ప్రజాసామాన్యానికి అందజేసి, ఉత్తేజపరచిన సాంప్రదాయము మనది భజనలతో, నృత్యములతో, వీధినాటకాలతో పగటివేషములతో, బొమ్మలాటలతోను, మన జానపద జీవనం మారుమ్రోగుతూ వచ్చింది తీర్థాలు, మేలాలు, సంబరాలు సాగుతూ వచ్చాయి గతంలో శ్రీమంతులూ, పురశ్రేష్ఠులూ యీ కళలకు పోషణాకర్తలయినా, యీ కళల అనుభవమంతా జనసామాన్యానిదే అవ్వడాను ఇక నుండే, పోషణానుభవమూ కూడా సామాన్యప్రజలదే

ఈనాడు యీ కళలన్నిటినీ సమ్మిళితము చేసుకొని, చలనచిత్ర(సినిమా) కళ ఒక్కొండంగా అభివృద్ధిజెంది పోతోంది చలనచిత్ర నిర్మాతలు, దర్శకులు, ప్రజాభిప్రాయాన్ని గమనిస్తూ, వారి అభిరుచికి అనుగుణ్యముగా చిత్రాలు నిర్మిస్తున్నారు ఏ కొద్దిమంది రసజ్ఞులయొక్కయో ఏ ప్రత్యేక శిష్టులయొక్క ప్రభావమోకాక, జనసామాన్యముయొక్క ప్రభావమే గీటురాయి అవుతోంది

సంఘ జీవితమంతా సామాన్య పౌరుని దృష్టిలో పెట్టుకొని పరిణామ మొందుతున్నది రాజకీయంగా, ఆర్థికంగా, సాంఘికంగా, వ్యక్తుల మధ్య వ్యత్యాసాలను సన్నగింప జేసి, సమత్వము సమకూర్చి సామ్యవాదాను సారమయిన సంఘాన్ని సాధించే యీ యుగంలో అనలు మొదటి నుంచీ అంతరంగికంగా యీ తత్వమునే అనుసరించిన మన దేశంలో అతి సులువుగాను, వేగంగాను, ప్రజా వాతమయిన మార్గంలో కళల పురోగమనం జరగడం సహజమూ, స్వభావసిద్ధమేనని గుర్తించకతప్పదు అందచందాలను విరివిగా పంచిపెట్టి, అందరికీ అనుభవయోగ్యం చేసుకున్న సాంఘిక సాంప్రదాయము మనది లక్షలాది ప్రజలు నిరంతరం సేవించే దేవస్థానాలు, వారు పర్వదినములలో గుమిగూడి ఉత్సవాలు జరుపుకునే తీర్థాలూ మన కళాకేంద్రములు ప్రధానంగా దృశ్య కళలకవి అలవాలాలు మన దేశంలో అవి అల్లా పద్దెల్లుతూనేఉంటాయి యుగయుగాలుగా ప్రజాస్వామ్యాన్ని ఆకర్షించి ఉత్తేజపరచిన అజంతా-ఎల్లోరాలు మధుర, రామేశ్వరాలు, తిరుమల శ్రీశైలాలు, పూరీ పద్మనాభాలు యిందుకు సాక్ష్యాలు కావా!

దృశ్యకళల ద్వారా విశేషజ్ఞానాన్ని ఆనందాన్ని, ముక్తి మార్గాన్ని కూడా జనసామాన్యానికి అందజేసిన సంఘ జీవనాన్ని సంస్కరించిన ఈ సాంప్రదాయంలో ఆయా కళలు ఒకదాకి, కొకటి తోడ్పడి ప్రజా జీవనానిని అభ్యుదయ సాధనాలయి, వ్యక్తి, కుటుంబ జీవనాలకుకూడా మార్గదర్శకులగుటలో భారతీయ జాతి జీవనానికి ఒక ప్రత్యేకత గల శాంతి సామ్యతలు సమకూర్చబడిన చారిత్రక విషయమని ఎల్లరూ గుర్తించినదే

స్వాతంత్ర్యం కోల్పోయిక్రుంగిపోయిన శతాబ్దాల కాలంలో సహితం మనజాతి తన సహజోత్సాహాన్ని స్థైర్యాన్నీ కోల్పోలేదు ఇక స్వాతంత్ర్యం చేకూర్చుకున్న యీతడంలోనూ, రానున్న తరంలోను యీ దృఢమైన మనజాతి సాంప్రదాయం ఎల్లా ఉత్తేజవంతమవనున్నదోనుళువుగా ఊహించవచ్చును

అన్ని కళలకూ పునరుజ్జీవం లభించింది ప్రజాస్వామ్యం కళా వైఖరులను ప్రజానుగుణ్యంగా మారుస్తున్నది కూడాను కళలన్నీ ప్రజా జీవనాన్ని ప్రతిబింబిస్తూనూ తన చైతన్యం పొందుతున్నాయి ప్రస్తర శిల్పం, శిల్పం: చిత్రరచన, నభాసౌధాలనేకాక సామాన్య గృహాలను కూడా విరివిగా అలంకరిస్తున్నాయి చిత్రలేఖనం విశేషమయిన ప్రకటన కళగా విజృంభించింది అన్నికళలను మిళితం చేసుకొని విరాజిల్లుతున్న చలన చిత్రకళ అపూర్వ ప్రాధాన్యం కాంచింది ఈచలన చిత్ర ప్రదర్శనశాలలు ఒకదానిని మించినదొకటిగా అందచందాలతో ఆకర్షణీయమవుతున్నాయి అసంఖ్యాకంగా ప్రజలు నిరంతరంచేరే యీస్థలాలు నానాటికి ప్రజారంజకమయిన తమస్థలాలవుతున్నాయి ప్రజాజీవనంలో రానున్న తరంలో ఇవి ఎంతేనా ప్రముఖస్థానం దాల్చే కళా కేంద్రాలు కావడానికి సూచనలు కనుపిస్తున్నాయి సర్వ కళల మిశ్రమమయిన యీ చలన చిత్రకళ మహా ప్రభావంగల దృశ్య కళగా ప్రజా సామాన్యాన్ని ఆకర్షిస్తుంది చలన చిత్రాల్లో ప్రదర్శితమయే చిత్రాలన్నీ సామాన్య ప్రజా జీవనానికి ప్రతిబింబాలై సంఘ జీవనోత్తేజానికి సాయపడక తప్పదు యుగసంధిలో కొన్ని విధాలుగా కళా ప్రమాణాలు కొంత పటుత్వం నడలి దిగజారిపోతున్నట్లు కనుపడ్డా క్రమంగా నుస్థిర ప్రమాణాలు సమకూడి జాతి వికాసానికి చేయూత నొసగగలవు

రానున్న తరంలోకళా స్వరూపాలలో జిడ్డుగులు, మెరుగులు నగిషీలు నాజూకులు కొంతవరకు తగ్గి ప్రజా సామాన్య జీవ వాహినిని విశాలంగా ప్రతిబింబించేవిగా దృశ్యకళలు పరిణామం చెందేసూచనలు కనుపిస్తున్నవి నిరాడంబరతతో, వైశాల్యంతో ప్రస్తార శిల్పం మహా కట్టడాల నావహిస్తున్నదిశిల్పం, చిత్రలేఖనంకూడా ఒక విశేష వైదగ్ధ్యాన్ని ప్రదర్శిస్తూ సామాన్య ప్రజా జీవితపు విరివినీ ఉత్సాహాన్ని ప్రతిబింబింపగలవు నాట్యాలూ, నృత్యాలూ, నాటకాలూ విశేష ప్రజానుభవానికి ప్రజాపోషణకూ గురి అయినకొద్దీ తదనుగుణ్యంగా ప్రజారంజక స్వరూపాలను దాల్చడంలో పూర్వ సాంకేతికాలు నడలి ఈ కళారీతులకు సౌలభ్యంతో కూడిన వాస్తవితాంతర్గతమయిన పరిణామాలు సంభవింపక తప్పదు ఈ సూచనలప్పుడే అన్ని రంగాలలోను ప్రస్ఫుటమవుతూనే ఉన్నాయి విశేషించి, దృశ్య కళలు తమ సహజ సాంఘిక ప్రవృత్తిలో రానున్న తరంలో విరివిగా వర్ధిల్లి ప్రజా జీవితాన్ని ఇంకా ఉత్సాహవంతం చేసి ఉన్నత పథానికి చేర్చే సాధనాలుగా పరిణమించగల యోగ్యతకు ఈనాటి సూచనలే సాక్షిభూతాలనడానికి సందేహమేమున్నది

## సోవియట్ వైజ్ఞానిక విశేషాలు :

# నికొటిన్ లేని పొగాకు

పొగ త్రాగడం ఆరోగ్యానికి మంచిది కాదని అంటారు ఎప్పటికీ లక్షలాది జనం చుట్టలూ,

[ 2 వ పేజీ తరువాయి ]

### మానవ నిర్మిత గుండె, ఊపిరితిత్తులు

ఒక క్రొత్తరకం కృత్రిమ గుండెనూ, ఊపిరితిత్తినీ తయారు చేయడానికి సోవియట్ శాస్త్రజ్ఞులు కృషి చేస్తున్నారు గత సంవత్సరాంతంలో, హృద్రోగాల శస్త్ర చికిత్సకు ప్రొఫెసర్ అలెగ్జాండర్ విష్‌నెవ్‌స్కీ అనే వైద్యుడు ఒక కృత్రిమ గుండెనూ, ఊపిరితిత్తినీ యిదివరకే వుపయోగించారు

ఒక కృత్రిమ మూత్రపిండాన్ని (కిడ్నీ), మూత్రకోశంలోనూ, వైద్యరనకోశంలోనూ (గైల్‌డక్ట్స్) చేరే రాళ్ళను పొడిగా చేసివేయడానికై ఒక పరికరంతోనూ సూపర్‌సోనిక్ శస్త్రవైద్య పరికరాలనూ తయారు చేయడానికికూడా శాస్త్రజ్ఞులు కృషి చేస్తున్నారు సోవియట్ దేశప్రయోగ శస్త్రవైద్య పరికరాలనంస్థయిటీసల జరిపిన సమావేశంలో యీ విషయం తెలియజేయబడింది వైద్య పరికరాలను డిజైన్ చెయ్యడములో పాల్గొంటున్న 500మంది సోవియట్ డాక్టర్లు, ఇంజినీర్లు యీ సమావేశములో పాల్గొన్నారు

నరాలనూ, రక్తనాళాలనూ, పేగులనూ కుట్టే పరికరాలతోనూ 80 రకాల పరికరాలను యీ సంస్థ గడచిన ఏడాది డిజైన్ చేసింది

గుండె, ఊపిరితిత్తుల శస్త్రవైద్యమునకు పరికరాలూ, విద్యుచ్ఛక్తితో పని చేసే ఒక క్రొత్తరకం కత్తి భారీస్థాయిలో ఉత్పత్తి చెయ్యడం ఆరంభమైంది (టాస్)





గారాళముగా తిరిగి
ఊపిరిపీల్చండి
ఉబ్బసము కొరకు
ELIXIR EFELIN
(ఎల్జిగిర్ ఎఫిలిన్)
ఉబ్బసము మరియు దీనికి
సంబంధించిన వ్యాధులన్ని
నివారణచేయుటకు
అద్భుతమైన ఔషధము
ఇన్‌డొకొ రెమిడీస్
లిమిటెడ్
457, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ రోడ్
బొంబాయి-4
సోల్ డిస్ట్రిబ్యూటర్స్
ఆంధ్రప్రదేశ్, మరియు బెరంగాబాద్
ఖిర్, ఉస్మానాబాద్ పర్భణి గుల్బర్గ,
రాయ్‌చూర్ & బిదర్ జిల్లాలకు
మెసర్స్ గణేశ్ ఏజన్సీస్
సుల్తాన్‌బజార్, హైదరాబాద్


# రేడియో

## హైదరాబాద్

మంగళవారం, మార్చి 11

405 4 మీటర్లు (740 కిలోసై)

ఉ॥ 6 50 సుప్రభాత్ (8), 7-00 తెలుగు వార్తలు 7-15 మేక్ జాన్ సాహెబ్ నాదస్వరం (విజయవాడ నుండి రిలే) 7-45 క-వా, 8-00 అం- వా, 8-15 హిం వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠం 8-45 సుగమ్ సంగీత్ (8) 9-00 ప్రసార సమాప్తి

మ॥ 12-30 మిశ్రమాధురి (8) 12-50 మ- వా, 1-00 మహిళాసమాజం 1-30 లయ విన్యాసం 1 50 తెలుగు వా, 2-00 ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు వా, 7 15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సంగీత సంచిక 8- 0 ఎస్ పి ఆర్ విఠల్‌రావు 8-30 కల్పలత (8) 9 00 అం వా, 9-15 సాహిత్య నందిని 9-30 ఎ ఐ ఆర్ వాద్యబృందము 10-00 మేక్ జాన్ సాహెబ్ నాదస్వరం 10-30 వాతావరణ సూచన

మీకు తెలియునా?

## భారత ప్రమాణీకరణ సంస్థ

1 భారత ప్రమాణీకరణ సంస్థ 1947లో నెలకొల్పబడింది వస్తువులకు సరకులకు నిర్మాణాలకు తయారీలకు సంబంధించిన ప్రమాణాలు నిర్ణయించి, వాటిని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అమలు జరిపించడం ఈ సంస్థ లక్ష్యం.

2 పరికరాలు తయారీవిధానాలు ముడిసరకుల ఉత్పత్తుల నాణ్యాన్ని అభివృద్ధి పరచడానికి ఉత్పత్తి దారుల యొక్క వాడకం దార్ల యొక్క కృషి సమన్వయ పరచి తద్వారా పరిశ్రమలను క్రమబద్ధం చేయడానికి ఈ సంస్థ తోడ్పడుతుంది నాణ్యపు అదుపు పద్ధతులను అమలులోకి తెస్తుంది పారిమాణిక చిహ్నాల నమోదుకు ఏర్పాట్లు చేస్తుంది

3 వైజ్ఞానికులు సాంకేతికులు పారిశ్రామిక ప్రభుత్వ సంస్థల ప్రతినిధులతో కూడిన అనేక సంఘాలు ఉప సంఘాలు బృందాల చేత ప్రమాణీకరణ సంస్థ ప్రమాణాలను తయారు చేయిస్తుంది

4 అనేక వర్గాల సహకారంతో భారతీయ ప్రమాణాలు రూపొందించబడుతున్నాయి గనుక అవి దేశవ్యాప్తముగా అమలులోకి రావడానికి అవకాశం ఉంది

5 భారతీయ ప్రమాణీకరణ సంస్థ 'ధృవీకరణ ముద్రల విభాగం ఒకటి ఏర్పాటు చేసింది భారతీయ ప్రమాణాలకు అనుగుణంగా తయారు చేయబడిన వస్తువులపై ఒక నిర్ణీతమయిన పారిమాణిక ముద్రలు వేసుకోడానికి ఉత్పత్తి దారులకు ఈ విభాగం లైసెన్సులు మంజూరు చేస్తుంది ఉత్పత్తిదారులు నాణ్యమయిన సరుకులను ఉత్పత్తి చేయడానికి, ఆ సరుకులు పారిమాణికమయినవని వాడకందార్లు గుర్తించడానికి ఈపద్ధతి అవకాశం కల్పిస్తుంది

6 ప్రభుత్వ శాఖలు తాము కొనుగోళ్ళు చేసేప్పుడు చాలవరకు భారత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న సరుకులనే కొంటున్నాయి

7 అంతర్జాతీయ ప్రమాణాలను నిర్ణయిస్తున్న అంతర్జాతీయ ప్రమాణీకరణ సంస్థ అంతర్జాతీయ ఎలెక్ట్రో టెక్నికల్ కమిషన్‌తో భారత ప్రమాణీకరణ సంస్థ సన్నిహితంగా సహకరిస్తోంది కామన్వెల్తు దేశాలలోని జాతీయ ప్రమాణీకరణ సంస్థలతో కూడా సన్నిహిత సంబంధం ఏర్పాటు చేసుకున్నది

## తెలంగాణా ప్రభుత్వోపాధ్యాయుల కోరికలు

ప్రభుత్వ వైఖరిపట్ల నిరసన తెలుపుతూ 5వ ఏప్రిల్‌లోగా తీర్చవలసిందని ఉపాధ్యాయసంఘవిజ్ఞప్తి

హైదరాబాదు మార్చి 9

హైదరాబాదురాష్ట్ర ఉపాధ్యాయ సంఘ అత్యవసర సర్వసభ్యసమావేశం ఇటీవల శ్రీ వి పి రాఘవాచార్యులు గారి అధ్యక్షతన జరిగినది ఇందుకు 5 వ ఏప్రిల్ లోగా ప్రభుత్వం సంఘం యొక్క న్యాయసమ్మతమైనకోర్కెలు తీర్చనియెడల తీవ్రమైన చర్య తీసుకొనవలసి వచ్చునని తెలియజేయడానికి తీర్మానించనైనది

అనంతరం కార్యావరణసంఘ నివేదిక చర్చకువచ్చినది దీర్ఘమైనచర్చలు జరిపిన అనంతరం ఈ దిగువ తీర్మానం ఆమోదింపబడినది

తెలంగాణ ప్రాంతపు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల ఉద్యోగ నిబంధనల రక్షణలు అమలు జరుగక పోవడంవల్లను ఇంకా ఇతర సమస్యలూ పరిష్కరింపబడకపోవడం వల్లను ఈసంఘం ఎన్నిసార్లు ప్రశాంతంగా ఉపాధ్యాయుల కోరికలను తెలియజేసినా, ప్రభుత్వం నిరాదరణ నిర్లక్ష్యం కనబరచుతున్నందువల్లనూ, 20వేల మంది ఉపాధ్యాయుల ఆశలు నిరాశలయిపోయినవి తమకోరికలను స్వయంగా తెలియజేసికొనేందుకు ఈ సంఘ ప్రతినిధులను కలిసికోవడానికైనా విద్యామంత్రిగా రనుమతించలేదు

ప్రభుత్వం ఈవైఖరివల్ల ఏర్పడ్డ పరిస్థితులదృష్ట్యా దీర్ఘాలోచనానంతరం హైదరాబాదు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ సర్వసభ్య సమావేశం ఉపాధ్యాయుల న్యాయమైన కోరికలను పూర్తి చేసికోవడానికై తీవ్రమైన చర్య తీసుకోవలసివచ్చునని, ప్రభుత్వానికి తెలియజేయవలెనని తీర్మానించుచున్నది కావున ప్రభుత్వం ఒక నెల రోజులలో అనగా 5 వ ఏప్రిల్ వరకు సంఘం కోరికలను పూర్తి చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నది ప్రభుత్వనిరాదరణ వైఖరి ఫలితంగా పరిస్థితులు ఇంకా విషమిస్తే ఆబాధ్యత సంఘానిదికాదు

కోరికలు

1 దిగువ వివరాలకులోబడి మాజీ హైదరాబాదు రాష్ట్రంలోని అర్హతలను, యోగ్యతలను అనుసరించి ఉపాధ్యాయులకు వెంటనే హైదరాబాదు స్కేళ్ళలో ప్రమోషను లివ్వవలెను

(అ) 42-54 గ్రేడు పొందుటకు మెట్రిక్యులేషన్ పరీక్ష యోగ్యత నిర్బంధం చేయరాదు ఏలన అది మిడిల్ ప్యాసైనవారి గ్రేడు

(ఆ) మెట్రిక్యులేషన్ పరీక్షప్యాసు కాని కాకపోనీ, మిడిల్ ట్రేనింగు పొందినఉపాధ్యాయులకు 54-98 1/2 గ్రేడులో ప్రమోషను లివ్వవలయును

(ఇ) 54 - 9 8 1/2 గ్రేడు లో ప్రమోషను పొందుటకు మెట్రిక్ ట్రేనింగు పొందినవారై అర్హులుకాగలరని ఇటీవలి విద్యాశాఖ జారీచేసిన సర్క్యులర్ ఉపసంహరించాలి ఏలన ఇది మెట్రిక్‌వారి గ్రేడు

(ఉ) మెట్రిక్ ట్రేనింగు పొందిన వారికిని, ఇంటర్మీడియట్ ప్యాసైనవారికి 81-130 గ్రేడు ఇవ్వవలెను

(ఋ) ఇంటర్మీడియట్ ట్రేండ్ ఉపాధ్యాయులకును, బి ఏ ప్యాసైన ఉపాధ్యాయులకును వారి గ్రేడైన 130-190 ఇవ్వవలెను ఈ గ్రేడుపొందుటకు బి ఏ ట్రేండ్ కావలెనను నిబంధన పెట్టబోవుచున్నారని తెలియవచ్చినది అనిబంధన పెట్టరాదు

(1) బి ఏ ట్రేనింగుపొందినవారికి 154నుండి 275 గ్రేడు ఇవ్వవలెను

(2) తెలంగాణాలోని వాన్ గెజిటెడ్ ఖాళీలును రెండవక్లాసు గెజిటెడు ఖాళీలను ఈ ప్రాంతపు నాన్ గెజిటెడు ఉపాధ్యాయులకు ప్రమోషనులిచ్చి భర్తీచేయవలెను ఇంతవరకు వానిలో నింపిన ప్రాంతేతరులను తొలగించవలెను

(3) ఒక్కప్రమోషను మరకుకాకవారివారి యోగ్యతల ప్రకారం గ్రేడులు వచ్చువరకు ప్రమోషను లిచ్చునట్టి పూర్తిరక్షణ ఇవ్వబడవలెను

(4) ఆంధ్ర- తెలంగాణా ఉపాధ్యాయుల ఉద్యోగాల విలీనీకరణమును ఆపి తెలంగాణా ఉపాధ్యాయులను యథాతథంగా ఉంచవలెను

(5) ప్రమోషను లభించుటకు నవంబరు 1956కి పూర్వం మూడేండ్ల సర్వీసుండవలెనను నియమం తొలగించి ఆనాటికిపూర్వం ఖాళీలో నియమింపబడినవారందరూ ప్రమోషనుల కర్హులగునట్లు ప్రకటింపవలెను

(6) తెలంగాణా స్కేళ్ళలో ఏర్పడిన ఖాళీలను ఈ ప్రాంతపు ఉపాధ్యాయులకందరికీ వారివారి యోగ్యతను బట్టి ప్రమోషనులు వచ్చువరకు కొత్తగా ఆంధ్ర గ్రేడ్లలో నియామకాలు జరుగరాదు

(7) 1961 వరకు తెలంగాణా ప్రాంతేతరులను ఉద్యోగాలలో నియమింపరాదు

(8) హైదరాబాదు ప్రభుత్వ వార్డానం ప్రకారం 30-42 గ్రేడుతక్షణమే రద్దుచేసి అస్థలాలను ఉచితమైన పెద్ద గ్రేడ్లలోనికి మార్చవలెను ఏలన ఈ గ్రేడులో నియమింపబడుట ఉపాధ్యాయులకు అవమానకరం ప్రస్తుతం ఈ గ్రేడ్లలో ఉన్నవారిని వైగ్రేడులో ప్రమోషనులివ్వవలెను

(9) ఇకముందుఉపాధ్యాయులుగా వారి యోగ్యతకు తగిన గ్రేడుకన్న తక్కువ గ్రేడులో నియమింపరాదు

(10) వేలాదిగా ఏండ్లతరబడిపడి ఉన్న జీతాల ఇంక్రిమెంట్లటి ఏ లబకాయాలు నియమిత కాలంలో పరిష్కారము చేయాలె అవరమైతే దానికై ఈ యేడు బడ్జెటుతో ప్రత్యేకమైన పద్దు కేటాయించాలె

(11) ఉపాధ్యాయులందరికీ ఎక్కడ పనిచేస్తున్న వారైనాసరే తెలుమొదటి తేదీన జీతాలు దొరుకాలె

(12) రెండవ సంవత్సరం బేసిక్ శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు కరువుభత్యం ఇంటి అద్దె యివ్వవలెను

(13) ప్రాంతీయ భాషల పరీక్షలలో కడతేరే తేదీ 5 ఏండ్లకు పొడిగించాలె ఇంక్రిమెంట్లు అపకుండా

జిల్లా తాలూకా కార్యావరణ సంఘాలు కేంద్ర కార్యావరణసంఘం ఎప్పటికప్పుడూ ఇచ్చే ఆదేశాలను అమలు పరచడానికి జిల్లా, తాలూకా కార్యావరణ సంఘాలను నెలకొల్పనిశ్చయింపబడెను

## చేతివృత్తుల అభివృద్ధికి సహకార సంఘాలు

న్యూఢిల్లీ గోష్ఠి సిఫార్సులు

న్యూఢిల్లీ, మార్చి 8

చేతివృత్తి సహకార సంఘాలను సమర్థంగా వ్యవస్థీకరించేందుకు ప్రతి రాష్ట్రంలోనూ ఒక సమూనా పథకాన్ని అమలుజరపాలని భారత రాజధానిలో జరిగిన గోష్ఠిలో సిఫార్సు చేయబడింది

వివిధ రకాల చేతివృత్తులను గురించి సర్వేజరిపి వాటిని అభివృద్ధి చేసేందుకుగాను సహకార పద్ధతులపై తీవ్రముగా కృషి సాగాలని యీ గోష్ఠి సిఫార్సు చేసింది అఖిల భారత చేతివృత్తుల సంస్థ యీ గోష్ఠిని ఏర్పాటు చేసింది

చేతి తయారీ వస్తువుల విక్రయ సౌకర్యాలను గురించి పరిశీలన జరిపిన మరొక గోష్ఠిలో విక్రయ శాలలను సమర్థవంతంగా నిర్వహించడం ఆవశ్యకమనీ, ప్రైవేటు వ్యాపారులకు కూడా ప్రోత్సాహ మివ్వాలనీ సిఫార్సు చేయబడింది

కేంద్ర వాణిజ్య పరిశ్రమిక శాఖా మంత్రి శ్రీ మొరార్జీదేశాయి యీ రెండు గోష్ఠులకూ ప్రారంభోత్సవం జరిపారు రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులూ, ప్రభుత్వ విక్రయశాలల, సహకార సంఘాల ప్రైవేటువ్యాపారుల ప్రతినిధులు యీ గోష్ఠులకు హాజరయ్యారు

చేతి తయారీ వస్తువుల అమ్మకంపై అమ్మకంపన్ను మినహాయిస్తే వాటి ఉత్పత్తికి తగుప్రోత్సాహం లభించి ఉత్పత్తి పెరుగుతుందని యీ గోష్ఠి సిఫార్సుచేసింది

చేతి తయారీ వస్తువుల విక్రయ సౌకర్యాల పరిశీలనకు ఒక కేంద్ర సంఘాన్ని నెలకొల్పాలనీ యీ రంగంలో అంతర్రాష్ట్రీయ వ్యాపారాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలనీకూడా యాగోష్ఠి సిఫార్సుచేసింది

బాలాజీ భవనంలో గీతోపన్యాసములు

హైదరాబాదు మార్చి 9

శ్రీ శ్రీనివాస బాలాజీ భవనము హిమాయత్‌నగర్‌లో మార్చి 10 తేదీ సోమవారమునుంచి 15 మార్చి శనివారము వరకు ప్రతినిత్యము సాయంకాలము 6-30 గంటలనుంచి 8- 30 గంటలవరకు అధర్వశ్రుతి" సంపాదకులు శ్రీశ గారి గీతోపన్యాసము జరుగును జిజ్ఞాసువులందరు సకాలమునకు విచ్చేయ ప్రార్థన

బిక్కనూర్ సిల్క్‌చేనేత సహకార సంఘం

బిక్కనూర్ మార్చి 9

ఈతుధ్య బిక్కనూర్ సిల్క్‌చేనేత సహకార సంఘ ప్రారంభోత్సవము శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజి డిప్యూటీ స్పీకర్ ఆంధ్ర గారి కరకమలములచే జరుపబడినది

జాతీయ పతాకము మరియు సహకార పతాకము శ్రీ ప్రగడకోటయ్య ఆంధ్రచేనేత ప్రధాన కార్యదర్శిగారు ఎగురవేసిరి సహకార సంఘాలకు ప్రభుత్వముచేసిన సహాయము ప్రజలు సహకార విధానమున నడుచుకునే పద్ధతుల వివరముగా తెలిపిరి

తర్వాత సంఘ కార్యదర్శి శ్రీకుర్రి బాల్ లింగంగారు సంఘ రిపోర్టు చదివిరి

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజి డిప్యూటీ స్పీకర్ ఆంధ్రప్రదేశ్‌గారి కరకమలములచే పారిశ్రామికులకు ఉత్పత్తిందముడివస్తువులు అందజేయబడి పారిశ్రామికులు ఏవిధంగాఉత్పత్తి చేసి సంఘానికి అప్పచెప్పి సంఘమును అభివృద్ధి చేయాలి అనే విషయం పారిశ్రామికులకు బోధించిరి

తర్వాత బిక్కనూర్ గ్రామములో అన్ని పరిశ్రమలు కలవు ఉన్ని సహకార సంఘముగూడ స్థాపించవలయునని కుర్మ పారిశ్రామికులకు బోధించిరి తర్వాత సభ శ్రీ కార్యదర్శిగారి ధన్యవాదములతో ముగిసినది

# లేఖావళి

## వరకట్న నిషేధశాసనం: కేరళ ప్రభుత్వం

ఆర్యా!

ప్రజలలోగల ఒక తప్పును తప్పనియు అదిచేసినవారిని శిక్షింతుమనియు, ప్రకటించుట ప్రజా పాలకులైన ప్రభుత్వము వారి విధ్యుక్త ధర్మము కాగలదు అందుచేత వరకట్న నిషేధ శాసనావశ్యకతను ఆంధ్రప్రదేశ్' శాసన సభవారు గుర్తించి గత నవంబరు మాసములో శాసనము చేయునున్న విషయము మనందరకువిదితమే ఇందుకు అభినందనయులే మన ప్రజా పాలకులు కాని ఇదెంతవరకు విజయవంతము కాగలదనేది-అన్ని వర్గముల వారికి కలిగిన సందేహము సమాజములో దురాచారముగా భావింపబడుతున్న మద్యపాన ముమీద నిషేధముపెట్టగా దురలవాట్లకు లోనైన వారిని పట్టివ్వలేని సమాజములో-వరకట్నము తీసుకోవడమే ఘనతగా భావించుతూ కుటుంబ గౌరవమర్యాదలకు పేరు ప్రతిష్ఠలకు వరకట్నములే కొలమానికముగా రూపొందినప్పుడు ఈ దురాచారము మాన్ప శక్యమా?-అనే సందేహము విజ్ఞాన వంతులకు కలగడములో ఆశ్చర్యము లేదు శాసనముచేసిన ప్రజాపాలకులే మద్యపాన నిషేధ శాసనమును ధిక్కరించుతున్న మన సమాజములో ఈ శాసనము ఎందుకు విజయవంతము కాలేకపోయినదో ప్రజలకు తెల్సిన విషయమే

'శాసన నిర్మాతలకంటె శాసనధిక్కారకులే ఎల్లప్పుడూ ముందుంటారు" అనే సామెత మనలో వుండనే వుంది కాని చిత్రమేమిటంటే-ఒకవైపు శాసన నిర్మాతలనిపించుకుని-మరో వైపు వారే శాసన ధిక్కారకులగుతున్నారు చెప్పే దానికి-చేసే దానికి-ఏ పనిలోను ఎట్టి సంబంధమూ, ఎన్నడూ చూపని నేటి మన ప్రజానాయకులనుపరిశీలిస్తూంటే మన సమాజములో ఈ శాసనాల ఫలితాలనూ హిస్తుంటే అంతా అగమ్యముగా వున్నది

భూసంస్కరణ బిల్లు అమలు జరుపబోతున్నామని-భూస్వాములైన హితులకు సుతులకు మన మంత్రి వర్యులు ముందుగానే మేలుకొమ్మని బాకాలూదుతున్న విషయాన్ని పరిశీలిస్తుంటే వరకట్న నిషేధ శాసనము నిజముగా ప్రజా క్షేమం కోరే చేసియున్నారా-యనిపించడములో నేర మేమీ లేదు ప్రజల కష్టాలను తీర్చడమే ధ్యేయముగా పెట్టుకొని వరకట్న నిషేధ శాసనము చేసియున్నారో-లేక ఏదో యొక హంగామా-మన నాయకుల పర్యటనలవలె శాసన సభలో జరుగుతూండవలెనని చేసియున్నారో ఏ విధంగా చేస్తేనేం?-మొత్తముమీద ఈ శాసనము ద్వారా వరకట్నాల బాధలు కొంతవరకు పరిష్కారమవుతాయనే ప్రయోజనము మనకుంది పోతే ఈ శాసనముకంటె ప్రజలలో నైతికమైన మార్పును మన నాయకులు తీసుకొరాగలరని ఆశిద్దాం

ఈ వరకట్నాల బాధలు ఒక్కమన రాష్ట్రములోనేకాదు- ఇంచుమించు దేశమంతటా ఈ దురాచారపు దురంతాలకు అంతులేకుండా వుంది మన దేశములోనేకాక ప్రతిదేశములోనూ ఈ అత్యాచారములు ఏదో యొక రూపములోవున్న విషయమే అయితే తొలిగా శాసనముచేసినది ఒక్క మన రాష్ట్రములోనే "తీగలాగితేనే కాని డొంక కదల దన్నట్టు"-ఏదో యొక రాష్ట్రములో శాసనము చేస్తే-ఆదే దేశమంతటా ప్రచారమయి వ్యాపిస్తుంది ఇదే విధముగా అన్ని రాష్ట్రములకంటే ముందుగా భూ సంస్కరణ బిల్లు ఆదర్శమంతముగా అమలు జరిపి, ప్రజా మన్ననలందు కొన్న కేరళ ప్రభుత్వమును అనుసరిస్తూ మన రాష్ట్ర పాలక వర్గము కూడ ఈ బిల్లును ప్రవేశ పెట్టబోతున్నట్టు మన మంత్రుల ఉపన్యాసాలద్వారా వింటున్నాము

'కేరళ' శ్రీ నంబూరి పాద్ ప్రభుత్వము మన రాష్ట్ర వరకట్ననిషేధ శాసనమును కొలది మార్పులతో తయారుచేసి త్వరలోప్రవేశపెట్టబోతున్నట్టు అప్పుడే బిల్లును తయారుచేసి కేంద్ర ప్రభుత్వ ఆమోదముకోసం పంపినట్లు మనకు తెల్సిన విషయమే భూ సంస్కరణ బిల్లు అమలుజరిపి, దేశమంతటికి ఆదర్శవంతమైన కేరళ ప్రభుత్వము ప్రజా క్షేమంకోరి రాజకీయ రంగములోనే కాకుండా-సాంఘిక దురాచార నిర్మూలనలో కూడ ముందంజవేస్తూన్నందుకు సంఘసంస్కరణాభిలాషులంతా హృదయపూర్వకముగా అభినందించాలి

శాసనము చేయుటవరకే మా బాధ్యతన్నట్టు మన మంత్రులు ప్రవర్తిస్తున్నారు లేకుంటే వరకట్ననిషేధ శాసనము గురించి ప్రజలలో ఒక్క మంత్రిగారయినా ప్రచారంచేస్తూ ఉపన్యాసాలిచ్చారా? ఎందుకు ప్రచారం చేస్తే ప్రజలను నీతిదాయకులుగా చేయకూడదు? ప్రజలూ, ప్రభుత్వమూ సహకరించినప్పుడే లక్ష్య సంబంధి అంటూ మన మంత్రులు చెబుతు పిప్పిలాటి మహోపన్యాసాలిస్తారే కాని-ప్రజలను పీల్చి పిప్పిచేస్తున్న వరకట్నాల బాధలను గురించి ప్రజలకు బోధించకుండా మిన్నకుండుటతో చనీయముగావున్నది కనీసం వారైనా ఆచరిస్తూంటారేమో గులకు కొత్త పద్ధతి చూపించవలదురు గాక!

ఏ ఆశయముతో వరకట్ననిషేధ శాసనము చేసియున్నారో మన నాయకులు- తదాశయ రీతిలోకోరి ప్రజలలో విరివిగా ప్రచారముచేస్తూత్వరితగతిలో ఈ దురాచార దురంతాలనుండి మనలను విముక్తులను చేస్తూ కాపాడగలరని ఆశిద్దాం మన భారతదేశములోనే ఆదర్శవంతమైన కేరళ ప్రభుత్వము కూడ పార్టీ విచక్షణ చూపక ఏకగ్రీవముగా ఆమోదించి తగు కట్టుదిట్టములతో వరకట్ననిషేధ శాసనము చేసి త్వరిత గతిలో సామాన్య ప్రజలను బాధిస్తున్న ఈదురాచారమును నిర్మూలించి తమ ఆదర్శ కృషిని యావద్భారతదేశమునకే చాటగలరని అమిత విశ్వాసముతో నమ్ముతున్నాను

ఇట్లు

కె వి యస్ సూర్యనారాయణరాజు

19-2-58

## పహాబాద్, హైదరాబాద్ ఈస్టు వెస్టు తాలూకాల నాజర్లు

ఆర్యా!

పహాబాద్ తాలూకానాజర్ లైఫ్ ఇన్స్యూరెన్సు పేజంటుగా కూడా పని చేయుచున్నారు వీరు పాఠశాల తనిఖీకి వచ్చి ఉపాధ్యాయులను బెదరించి తప్పుడిపార్టును తయారు చేయుదురు ఇన్సూరెన్సు పాలసీ కొంటే యీ రిపోర్టు మీముందరనే దింపి వేస్తానని చెప్పును ఉపాధ్యాయులు భయపడి ఇన్సూరెన్సు పాలసీ కొనుట జరుగుచున్నది వీరు క్యాజువల్ లీవ్ ఫారములు అచ్చు వేయించి ఫారము ఒక్కంటికి అణాచొప్పున ఉపాధ్యాయులందరికీ అమ్ముచుందురు ఈ ఫారము భర్తీచేసి పంపితేనే లీవు మంజూరుచేయుదురు వీరు పహాబాద్‌లో కాక నల్లకుంట (హైదరాబాదు)లోనే నివసించుచుందురు

హైదరాబాద్ ఈస్టు-వెస్టు తాలూకాల నాజరుకు తెలుగురాదు వీరిని తెలుగు పాఠశాలలు తనిఖీ చేయుటకు ప్రభుత్వము నియమించినది! వారిని ఉర్దూపాఠశాలలకు పంపి తెలుగు బాగా వచ్చిన నాజరును నియమించుటచాలఅవసరము ఈ విషయాలను ప్రభుత్వం వారు విచారించి తగు చర్య తీసుకొనవలెనని ప్రార్థన

ఇట్లు

డి నారాయణ మూర్తి

గోషామహల్, హైదరాబాదు

4- 3-58

## బేసిక్ విద్యా చర్చా గోష్ఠి

హైదరాబాద్, మార్చి 9

తెలంగాణా ప్రాంతపు ప్రథమ విద్యా చర్చాగోష్ఠి బిఖనూరు బేసిక్ ట్రైనింగు పాఠశాలలో ఇటీవల నిర్వహించబడినది గోష్ఠికి ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టరు శ్రీ యన్ రామలాల్ ప్రారంభోత్సవం చేశారు

1957 డిసెంబర్‌లో వరంగల్లులో జరిగిన బేసిక్ విద్యా మహాసభలో తాను పాల్గొనజాలక పోయినా, యిప్పుడు యీగోష్ఠికి ప్రారంభోత్సవం చేసే అవకాశం కలిగినందుకు శ్రీ రామలాల్ గారు తమ హర్షం వెలిబుచ్చారు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖవారు ప్రకటించిన కరపత్రంలో పేర్కొన్న బేసిక్ విద్య వివిధ సమస్యలను గుర్తించవలసిందనీ కేవలం మక్కికి మక్కి కాకుండా, దాని భావమును గమనించవలసిందనీ వారు సభలోని ప్రతినిధులకు వారు సలహాయిచ్చారు తమతమ పాఠశాలల్లో ప్రవేశపెట్ట బడుతున్న చేతిపనుల విషయంలో వాటికి గల విద్యా ప్రాముఖ్యతను ఉత్పత్తిశక్తిని గురించి ఆలోచించి కళాత్మక సృష్టికి భంగం కలిగించవద్దని కూడా ఆయన హెచ్చరించారు కేవలం ఆదాయం దృష్టితోనే పాఠశాలలు వీటిని చూడరాదన్నారు

ఈ సమావేశానికి వచ్చిన ప్రతినిధులందరూ డైరెక్టరు అధ్యక్షతన సమావేశమయినారు మౌలానా అబుల్ కలాం ఆజాద్ మరణానికి సంతాప తీర్మానం చేయబడింది- సభ్యులందరు ఒక నిముషంపాటు మౌనంగా లేచి నుంచుని శ్రద్ధాంజలి సమర్పించారు తరువాత ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ బన్సీలాల్ స్వాగత ప్రసంగం చేశారు తెలంగాణా ప్రాంతంలోని వివిధ శిక్షణ కేంద్రాల నుండి వచ్చిన ప్రతినిధులందరూ 6 విభాగాలుగా ప్రత్యేకించబడి బేసిక్ విద్యా సమస్యలను చర్చించటానికి ఉపక్రమించారు బేసిక్ పాఠశాలల్లో శిక్షణ, తిరిగి శిక్షణ పరిపాలన వ్యవహారాలు, బేసిక్ పాఠశాలలు సాంస్కృతం, ప్రచారం, పరిశోధన, రికార్డులు, రిజిస్టర్లు, చేతిపనులు స్వయం పోషకత్వం మొదలగు అనేక సమస్యలు చర్చించబడినవి ఈ ఆరు గ్రూపులనుండి వివిధ సమస్యలను గురించి అనేకమైన సలహాలు చేయబడినవి బేసిక్ విద్యా కార్యక్రమాన్ని చిత్రీణ అనే అంశం గురించి వెంటపాడు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి వెంకటస్వామి ప్రసంగించారు "బేసిక్ విద్యలో చేతిపనుల స్థానం టెక్నిక్ సంబంధాలు, అనే రెండు విషయాలనుగురించి గోష్ఠుల ఏర్పాటు చేయబడినవి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపాధ్యక్షులు శ్రీ కొండా లక్ష్మణ్ గారికి స్వాగత మివ్వబడినది దేశములో రామరాజ్యస్థాపన జరగటానికి మార్గదర్శకులయి ఉపాధ్యాయులు పురోగమించాలని శ్రీ లక్ష్మణ్ ఆకాంక్షిస్తూ ప్రసంగించారు చర్చాగోష్ఠి కన్వీనర్ శ్రీ డి యల్ ఆనందరావుగారు అస్వస్థతవల్ల సభకు రాలేదు విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎ ఫణీంద్రుడుగారు వివిధ గ్రూపుల సదస్సుల పరిశీలన సమావేశానికి అధ్యక్షత వహించారు


మార్చి 10 11 12 13 తేదీలు
సా॥ 2-30 గం॥ ప్రతి కమ్యాటిని
వదినెగారి గాజులు
(తెలుగు)
అంజలి జయన అనంత్‌నాథ్, కమల్
దీపక్ మహల్ టాకీస్
(ఫోన్ 2097)
తగ్గింపు రేట్లు

8 వ సంయుక్త వారము

సాగర్ & ప్యారడైజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
మార్కండేయ వరంగల్
(Cima) ఛమ్రియా విడుదల

అద్భుతమైన 8 వ వారము
విజయ గోపాల్ ప్రొడక్షన్స్
గంగా - గౌరీ - సంవాదమ్
(తెలుగు)
జానకి, కృష్ణకుమారి, నాగయ్య, సి హెచ్ నారాయణరావు
రహత్ & రీగల్
హైదరాబాద్ ఖైరతాబాద్
రామాటాకీస్ (చౌదరి) వరంగల్
(Cima) పూర్ణా రిలీజ్

అద్భుతమైన 24వ సంయుక్త వారము
ఎ. వి. ఎమ్. వారి
'భాభి' (హిందీ)
ప్రభాత్ అలంకార్
హైదరాబాద్ సికింద్రాబాద్.
(Trupix) కర్నాటక విడుదల

నేటి రాత్రి నేటి రాత్రి
వర్మ ఫిలిమ్స్
* భాఘి - సిపాయి *

## ది సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్

# నోటీసు

ది సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్ యొక్క ప్రతి సంవత్సరము జరిగెడు పద్దెనిమిదవ సర్వసభ్య సమావేశము 1958 సం॥ మార్చి 31 వ తేది (సోమవారము) సా॥ 4-0 గంటలకు హైదరాబాద్-(ద) లో సోమాజిగూడ యందు 6-3-655 నంబరుగల "అలివిల్లా" లో గల రిజిస్టర్డు కార్యాలయమందు ఈ క్రింది తెలుపబడిన అంశములను చర్చించుటకుగాను జరుగునని ఇందుమూలముగా తెలియచేయడమైనది

(1) 1957 సం॥ జూన్ 30 వ తేదితో అంతమైన ఆర్థికసంవత్సరమునకు చెందిన ఆడిటెడ్ బాలెన్సుషీట్ మరియు ప్రాఫిట్ అండ్ లాస్ అకౌంటును పరిశీలించి ఆమోదించుట

(2) డివిడెండ్ (లాభములో భాగము) ప్రకటనను ఆమోదించుట

(3) కంపెనీయొక్క ఆర్టికిల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క 122 ఆర్టికిల్ ప్రకారము వరుసప్రకారము విరమించుచున్న డైరెక్టర్ల స్థానములో డైరెక్టర్లను నియమించుట

(4) ఈ సంవత్సరము (1957/58) నకు గాను ఆడిటర్లను నియమించి వారి ప్రతిఫలమును నిర్ణయించుట

### ప్రత్యేకాంశములు

(5) 1956 సం॥ కంపెనీల ఆక్టుయొక్క 261 సెక్షను ప్రకారము శ్రీనివర్తి సుందరేశన్ గారిని కంపెనీ డైరెక్టరుగా నియమించుట అనే విషయమును ఆలోచించి అవసరమైనచో ఈ క్రింది ప్రత్యేకతీర్మానమును ప్రవేశపెట్టి ఆమోదించుట ఇదే సెక్షను ప్రకారము కావలసిన ఒక ప్రత్యేక నోటీసువచ్చినది గనుక పైన చెప్పబడిన ఆక్టుయొక్క 190 సెక్షనుక్రింద వివరించిన ప్రకారము వాటాదారులకు ఇందుమూలముగా తెలియచేయడమైనది

'మేనేజింగ్ ఏజెంట్లు మెసర్స్ విల్లా బ్రదర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారిక్రింద ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ పదవిలోఉన్న శ్రీనివర్తి సుందరేశన్ 11 బ్రిచ్ క్యాండీగార్డెన్స్, బాంబె-16 వారిని కంపెనీ డైరెక్టరుగా నియమించుటకు తీర్మానించడమైంది

(6) బాంబె స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క ప్రస్తుతపు నిబంధనలకు సమ్మతముగా ఈ కంపెనీ ఆర్టికిల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క 40 ఆర్టికిల్ ను చేయుటకుగాను ఆలోచించి అవసరమైనచో ఈ క్రింది ప్రత్యేక తీర్మానమును ఆమోదించుట

(1) కంపెనీ ఆర్టికిల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క 40 ఆర్టికిల్ లో ఇప్పుడున్న సబ్ క్లాజ్ (బి) ను తొలగించుట

(11) ఆర్టికిల్ 40 (ఏ) ను సవరించి ఆర్టికిల్ 40 గా చదువుట మరియు ఆర్టికిల్ వివరఉన్న "అండ్" ను తొలగించుటకు తీర్మానించడమైనది

(7) ఈ క్రింది తీర్మానమును ఆలోచించి అవసరమైనచో సవరణతో గాని లేక సవరణలేకుండా గాని ప్రత్యేక తీర్మానముగా ఆమోదించుట

'మేనేజింగ్ ఏజెంట్ల యొక్క అసోసియేట్స్ అయిన ది గ్వాలియర్ రయన్ సిల్కు మాన్యుఫాక్చరింగ్ (వీవింగ్) కంపెనీ లిమిటెడ్ అండ్ సెంచరీ స్పిన్నింగ్ అండ్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్ బాంబె వారితో ఈకంపెనీతరపున ఉప్పుచెక్క సోడియమ్ సల్ ఫేడ్ మరియు ఇతర రసాయన వస్తువులను ఈ కంపెనీచే పైన చెప్పబడిన అసోసియేట్ కంపెనీల నుండి మీటింగుముందుపెట్టి రైర్మన్ గారిచే అభేదమును తెలిసికొనుటకుగాను సంతకము చేయబడిన డ్రాఫ్ట్ కంట్రాక్టులలో చెప్పబడిన నియమములు నియామకముల ప్రకారము ఒప్పందములు జరుపుటకు కంపెనీ డైరెక్టర్లకు ఇందుమూలముగా అధికార మివ్వడమైనదని తీర్మానించడమైనది"

కంపెనీషేర్ రిజిస్టర్లు 1958 సం॥ మార్చి 17 వ తేది నుండి 1958 సం॥ మార్చి 31 వ తేది వరకు (రెండు రోజులు కలిపి) మూసియుండును

"అలివిల్లా"
సోమాజిగూడ
హైదరాబాద్-(ద)
తే॥ 22-2-1958

బోర్డువారి అనుమతిన
సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్ తరపున
యస్ వైద్యనాథన్
కార్యదర్శి
(కంపెనీ చట్టము)

నోట్ - (1) సమావేశమునకు హాజరై వోటు చేయుటకు అర్హత గల సభ్యుడు తనకుబదులు హాజరై తనతరపున వోటుచేయుటకు ఒక ప్రతినిధిని నియమించుటకు అర్హత కలిగిఉన్నారు ఇట్టి ప్రతినిధి కంపెనీసభ్యుడై నుండనవసరములేదు

(2) 1958 సం॥ మార్చి 15 వ తేది నాటికి ఏ వాటాదార్ల పేర్లు కంపెనీ వాటాదార్ల రిజిస్టరులో నమోదైయున్నవో అట్టి వాటాదారులకు డివిడెండ్లను శాంక్షన్ అయినతరువాత 1958 సం॥ జూన్ 30 వ తేదీన గాని లేక అంతకు ముందు గాని చెల్లింపబడును

1956 సం॥ కంపెనీల ఆక్టుయొక్క సెక్షన్ 178 ప్రకారము పై నోటీసులోని 5 6, 7 వద్దులకు సంబంధించిన వివరణపట్టిక వాటాదార్లకు పై నోటీసుతోపాటు జారీచేయడమైనది

## సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం
## పి. డబ్ల్యు. డి. అనంతపూర్ సర్కిల్
అనంతపూర్

# చీప్ టెండర్ నోటీసు

అనంతపూర్ లో "ప్రభుత్వ హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రికి (బేస్ మెంట్ లెవెల్ పైన) బిల్డింగ్ నిర్మాణమునకు' గాను సూపరింటెండింగ్ ఇంజనీర్ పి డబ్ల్యు డి అనంతపూర్ సర్కిల్ వారు 4-4-58 తేది సా॥ 3-0 గం॥ వరకు అనంతపూర్ కార్యాలయమునకు అందునట్లు సీల్డు టెండర్లు కోరుచున్నారు

టెండరుయొక్క పూర్తివివరములు నిర్ణీతఫారములు ప్లానులు మొదలగునవి సేల్సుటాక్స్‌తోసహా రు 51/- (ఏబది ఒక్కరూపాయిలు) చెల్లించి (వాపసు ఇవ్వబడదు) దరఖాస్తుపైన మేనేజర్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయము నుండి 24-3-58 నుండి 2-4-58 వరకు ఆఫీసుపని చేయు వేళలయందు పొందవచ్చును

ప్రతి టెండరువెంట కోరబడిన రు 25 400 (రూపాయిలు ఇరువది ఐదు వేల నాలుగువందలు) డిపాజిట్ చెల్లించవలెను

పనికొఱకు సెక్యూరిటీ డిపాజిట్ గా రు 25 400/- (ఇరువదిఐదు వేల నాలుగు వందలు) చెల్లించవలెను

యల్ యస్ కంట్రాక్టుఫారము పనిని 20 మాసములలో పూర్తి చేయుటకు నిర్ణయించబడినది

సూపరింటెండింగ్ ఇంజనీర్
అనంతపూర్ సర్కిల్

Edited Printed Published by N Narotham Reddy M A for the Golkonda Publications Ltd at the Golkonda Press Hyderabad (AP)

# గోలకొండ గ్రంథాలయం

ఇంటావిడతో పోట్లాట వెల 1-50
రచన - మునిమాణిక్యం నరసింహారావు ప్రచురణ కవితా పబ్లికేషన్స్ విజయవాడ - 2

సాధారణంగా గ్రంథ శీర్షిక చూడగానే ఇది నవలో లేక కథల సంపుటి అనో భావించుటకు అవకాశం కలదు కాని ఇది ఆ రెండూ కాదు గృహస్థాశ్రమానికి భార్యా భర్తలు పాత్రధారులు ఆర్థిక సంసారాన్ని ఈడడంలో వీరి మధ్య కలతలు ఎట్లావస్తాయి? ఎందుకు వస్తాయి? వాని స్వరూప స్వభావాలు అవి శాశ్వతంగా చేయుటకు లేక వస్తే నివారణకు ఏం చేయాలి అనే ప్రశ్నలు చర్చించారు రచయిత ఇందు అయితే ఈ ప్రశ్నలకు ఇందు శాస్త్రీయమైన సమాధానం లభించదు హాస్యపూర్వక ధోరణిలో శ్రీ మునిమాణిక్యం ఇట్టి కలహాల చర్చించారు రచన హృదయాన్ని గిలిగింతలు పెడుతూపాఠకుల చివరివరకు తీసుకొని వెళ్ళుతుంది నవ్వించుతుంది ఇది గృహ కలహాల గూర్చిన హాస్యపూర్వక వర్ణనగాని వాని నివారణోపాయాల సూచించే పుస్తకం కాదు

మోక్షసాధని వెల - 0-87

ప్రశాశకులు గీతా ప్రచార సమితి చేర్యాల వరంగల్ జిల్లా ఇది ఒక ఆధ్యాత్మిక వ్యాస సంపుటి శ్రీజయదయాళజీగోయెంద్ హిందీ వ్యాసములను జి టి యాదగిరిరావుగారుఆంధ్రీకరించారు

ఆధ్యాత్మిక చింతన నన్నగిలిన ఈ కాలములోగీతాప్రచారమునకుగ్రంథ ప్రచురణ రూపములో కృషి చేయుట ప్రశంసనీయమగు విషయము భగవత్ గీతకు వ్యాఖ్యానములు కోకొల్లలుగా వెలువడినవి గీతలోగల నిగూఢమైన ఆధ్యాత్మి కామృతమును సరళము సబోధకమైన ఆరు వ్యాసములలో ఈ గ్రంథమందు అందించుటకు ప్రయత్నము జరిగినది 'మోక్ష సాధని' జిజ్ఞాసువులకు జీవితమును ఎలా పద్విని యోగం చేసుకోవాలో భక్తి భావం అంటేఏమిటోవివరింపగలదు జాతస్య మరణం ధృవమ్ అని ప్రతి జీవికి మృత్యువు అనివార్యము దాని గూర్చి భయపడుట వ్యర్థము అశ్వరమైన శరీరమును ధర్మసాధనకు ఉపయోగించుకొనవలెను పరమేశ్వరుని సదాధ్యానించుటతోడనే భావనాశక్తికి సార్థక్యం మనుష్యుడు సదా దేని నిగూర్చి చింతిస్తాడో అంత్యకాలములో గూడా అదే చింతనకలిగి అభావాన్నే మరణానంతరం పొందుతాడు కర్మజీవి అయిన మనుష్యుడు ముముక్షువు దగుటభక్తినిసాధనంగా తీసుకొనాలని కర్మభక్తిజ్ఞాన యోగములలో భక్తి మార్గమేఉత్తమమైనదిజనుసరణీయము అని ఈ గ్రంథం సందేశాన్నిస్తున్నది

నీవు - నీ శరీరం వెల 1-50

ప్రచురణ - దేశ కవితా మండలి విజయవాడ - 2 హెర్మన్ స్నిడర్ నివాస్నీడర్ ల రచనకు డాక్టర్ త్రిపురనేని వెంకటేశ్వరరావుగారి తెనుగు సేత ఇది

శరీరం అతి విచిత్రమైనయంత్రము మానవ నిర్మితములైన రేడియోవిమానాలు మున్నగు క్లిష్టాతిక్లిష్టములయిన వానికన్నా దీనికి ఒకప్రత్యేకతకలదు దేహము పెరిగి పెద్దదవుతుంది రుచి అనుభూతి దృష్టి శ్రవణ వాసనలు దీనికి ఉన్నాయి మనం తీసుకొనే ఆహారం వెన్తురుఎముకలు చర్మంక్రింద మార్పు చెందుతుంది ఈ వివరాలన్నీ ఇందు చర్చింపబడినవి ఆహారం శరీరానికి ఎట్లు ఉపయోగ పడుతుంది జీర్ణప్రక్రియ ఎట్లు ఉంటుంది? మెదడు పనిచేసే విధానం శరీరంపనిచేయుటకు మనము ఏవిధంగా తోడ్పడుతాము మున్నగు మన దేహానికి సంబంధించిన అవసర విజ్ఞానాన్ని ఈ గ్రంథం అందిస్తున్నది దేహారోగ్యాన్ని కాపాడుకొనుటకు శరీరపు వివిధ అంగముల గతుల తెలుసుకొనుటకు పఠింపవలసిన గ్రంథమిది

అంజలి వెల 1 50

ప్రచురణ శ్రీ గోదా గ్రంథమాల శ్రీమన్నారాయణపురం ఉల్లిపాలెం పోస్టు దివి తాలూకా కృష్ణా జిల్లా

ఇందు శ్రీమాన్ నల్లూరిచక్రవర్తుల కృష్ణమాచార్యులవారు రచించిన గోదాత్రింశన్మాల పంపత్కుమార జగన్నాథ తిరువేంకటాచార్యుల తిరుప్పావు అనువాదం మరో ఇద్దరు రచయితలు వ్రాసిన ఆశాంక, శ్రీ నరసింహస్తుతి ఇందు కలవు కర్మజ్ఞానభక్తి ప్రపత్తుల బోధించే గద్య పద్య రచనలనుప్రచురించి సారస్వతసేవతోపాటు ఆస్థికధర్మ ప్రచారమును చేసే సదుద్దేశముతో గ్రంథమాలనుస్థాపించిశ్రీమాన్ నారాయణపుర దేవస్థాన ధర్మకర్తలు నేయుచున్నకృషిప్రోత్సహింపదగినది ఈ గ్రంథమాల తొలి కుసుమము అంజలి లోని పద్య రచనలు నాలుగు భక్తిభావ సమన్వితములేను ఇందలి నరసింహస్తుతిలోని ఈదిగువ పద్యాన్ని మచ్చుతునకగా గ్రహింప నగును -

అతుకుల బొంత దేహ మిది,
యారయదోషపు బుంత యెంతగా
వెతకిన రంధ్ర జాలము లె
మిత యొకింతయులేదు గానరీ
చితరము నంతయుం గరకు మే
రుపడగా వినువంత వాయ నీవతి
దృఢమైన చింత, మనసా హరి
పాదము లాశ్రయింపుమా!

ఆయుఃక్షీణము వెల 2-50

గ్రంథకర్త పాలపర్తినరసింహారావు ప్రకృతివైద్యులువేటపాలెంగుంటూరు జిల్లా

వివిధ దురభ్యాసాలు దుర్వ్యసనాల వల్లవ్యాధులుఉత్పన్నమై దేహదార్ఢ్యం తగ్గిజవసత్వాలుఉడుగుతాయి ఆయుఃక్షీణము కలుగుతుంది నేడు అధికంగా వ్యాపిస్తున్న క్షయ మున్నగు అంటువ్యాధుల నివారణ ఎన్ని వైద్యశాలలు స్థాపించినా డాక్టర్ల పెంచినా సులభ సాధ్యం కావడం లేదు దీపమునకు చమురు పలె జవ సత్వములే మానవునకు జీవశక్తి ఇదే ఆయుర్దాయము ఆయుఃక్షీణానికి ఆరోగ్యమునుకోల్పోవడానికి గల కారణములు తెలుసుకొని అన్ని వైద్యవిధానాలలోకెల్లా చౌకదయిన ప్రకృతి వైద్య సూత్రాలను అనుసరించడం ఉత్తమము క్షేమకరమని గ్రంథకర్త ఇందు బోధిస్తున్నాడు గ్రంథము సాంకేతికపద భూయిష్టంగా కాక ఆకర్షకంగా చక్కని శైలిలో కలదు ఆయురారోగ్యాన్ని కాంక్షించే వారెల్లరూ చదువతగినది

నాకవనము వెల 0-50

రచన మేడేపల్లి లక్ష్మీకాంతము ప్రతులకు సరస్వతి బుక్ డిపో చార్ మినార్ హైదరాబాద్

శ్రీలక్ష్మీకాంతంగారుఅప్పుడప్పుడు వివిధ శీర్షికలపై వ్రాసిన పద్యముల ఈ లఘుపుస్తకంగా ప్రచురించి దేవులపల్లి వేంకటకృష్ణ శాస్త్రిగారికి కృతి సమర్పణ చేశారు ఇందలి ఎసంతము గులాబి విచ్చగత్తె అను శీర్షికలతో వ్రాయబడిన పద్యములు వీరి పద్య రచనాశక్తికి ఉదాహరణలుగా గ్రహింపనగును వీరికవిత్వము మృదు మధుర భావములతో శృంగార రస ప్రధానముగా ఒప్పుచున్నది మునుముందు వీరి రచనలు ఇంకా ఎక్కువ ప్రచురణ పొంది పాఠక లోకపు ఆదరాభిమానాల చూరగొనగలవనిఆశింపవచ్చును

కారుమేఘాలు వెల 0-50

రచన నాయని దామోదర రెడ్డి కొత్తపల్లి తాలూకా దేవరకొండ జిల్లా నల్లగొండ

చక్కని ముఖచిత్రంతో ప్రచురింపబడిన ఈ కథా సంపుటిలో కారుమేఘాలు అను పెద్ద కథ ప్రతిఫలం లోకం కూసింది అను మరో రెండు కథలు ఉన్నాయి ప్రేమాజుగుందలి అన్యాయాలను అక్రమాలను బయటపెట్టి కుళ్ళును కడిగివేసే ప్రధాన ఉద్దేశంతో రచయిత వ్రాసిన ఈ మూడు కథలు ఉద్వేగభరితంగాను ఆకర్షకంగాను ఉన్నాయి కారుమేఘాలు అను కథలో పార్వతి తనతల్లిఆరోగ్యంకోసం డాక్టర్ పశుప్రవృత్తికి ఎలా బలిఅయితుందకు మచ్చపడిన తనజీవితాన్ని ఎలా సరిదిద్దుకొన్నది చిత్రించబడినది ప్రతిఫలంలో మధు అనే విద్యార్థి తొలి ఉదేకంలో కమల అను క్లాస్ మేట్ ప్రేమలో పడితనను మనసారా ప్రేమించిన ఇందిరహృదయాన్ని గ్రహింపలేక పోశాడు జీవితంలో జరిగిన ఒక సంఘటన అతనికళ్ళను తెరపించి నిపలయిన ప్రేమ ఏమిలో అవగాహన చేయిస్తుంది లోకం కూసింది అనే కథలో శ్యామల అను యువతి విషాదగాథ వర్ణింపబడినది ఈ కథా సంపుటి రచయితకు ముమ్ముందు ఉజ్జ్వల భవిష్యత్తు కలదని సూచిస్తున్నది

మనదేశం ప్రతి వెల 0-8-0

సంపాదకుడు ఎన్ సత్యనారాయణరావు అరండల్ పేట గుంటూరు - 2

యాత్రిక సమాచారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ వైజ్ఞానిక తదితర వ్యాసాలతో ప్రచురింపబడుచున్నమాస పత్రిక ఇది సాలు చందా ౯ రూపాయిలు

కృష్ణవేణి

ఖండ కావ్యం రచయిత మదిగొండ సుబ్రహ్మణ్య కవి తెనాలి 27 పేజీలు 50 నయా పైసలు

సహ్యాగిరి నుండి సాగరం వరకూ కృష్ణానది పుట్టుక, ప్రవాహగతి సంగమాలను అభివర్ణిస్తూ యీఖండకావ్యం మూడు పాయలుగా వ్రాయబడింది సహ్యాగిరిమీదగల బ్రహ్మగిరి వేదగిరులను రెండు శిఖరాలున్నవనీ బ్రహ్మగిరిమీద విష్ణు స్వరూపంగా శ్వేతాశ్వత్థము వేదగిరిమీద శివస్వరూపంగా అమలకవృక్షం రూపొందాయనీ భూలోకంలో క్షామాన్ని పారద్రోలడానికి దేవతలప్రార్థనపై విష్ణు ప్రభావాన కృష్ణ శ్వేతాశ్వత్థం నుండి శివ ప్రభావాన వేణి అమలక వృక్షంనుండి ఉద్భవమై ప్రవహించి కృష్ణవేణిగా మహిమనార్జించాయనీ ఒక పురాణగాథ ఆధారంగా ఈ ఖండకావ్యాన్ని కవివ్రాశారు కృష్ణవేణీ ప్రవాహ మార్గంలోని విశేషాలను శీర్షాలను భూగోళాన్ని, చరిత్రను అక్కడక్కడ ప్రస్తావించారు భాషాశుద్ధికి యీ దిగువపద్యం ఉదాహరణ

గలగలా కృష్ణమ్మ కదలివచ్చెడు వేగ
గంధీర్య శామల శాలదన్ని
నీలాల కెరటాల నింగినంటుచువచ్చు
పాప సంఘంబుల పారద్రోలి
చారువస్త్రముకట్టి చకచకల్ ప్రచరించి
చేరు వాహినులతో చేయి కలిపి
చక్కని బాటగా సైకతస్థలముల
సంతోష హృదయాన సాగివచ్చి
మాపాలాల దడిపి సస్య మంగళముగ
సాగరుని చేరనేగెడు సలిల రాశి
వేల మైళ్ళకు పైబడి వివిధ గతుల
సాగి ప్రవహించు ప్రజల ప్రశంసలంది

కవిత కదళీపాకంలో ఉంటే యీ కవితను కవిని పరిచయం చేసే "ఆముఖం" అయోమయంగా ఉంది

గాంధీ సుభాషితములు

పద్యాలు రచన దేవులపల్లి సీతారామశాస్త్రి 27 పేజీలు 75 నయా పైసలు ప్రాప్తిస్థానం పరమేశ్వరీ పబ్లికేషన్స్, 60 సుందరమూర్తి వినాయకర్ కోయిల్ వీధి ట్రిప్లికేన్, మద్రాస్ - 5

గాంధేయ మార్గ ప్రబోధానికి సులభశైలిలో వ్రాయబడిన గీత పద్యాల సూక్తులు ఇవి గాంధీజీ తమ జీవితంలో అనేక విషయాల్ని గురించి కావించిన అభిప్రాయ ప్రకటనల్లో బోధనాంశాలను వర్గీకరించి యీప్రథమ ఖండం రచించారు సంఘసేవ, నిర్మాణకార్యక్రమం ఐకమత్యం అన్న అంశములపై గాంధీ ప్రవక్త అభిప్రాయాలు, ఇతరేతర అంశాలమీద ఆయన వెల్లడించిన అభిప్రాయాలు ప్రకీర్ణం అనే విభాగం క్రింద పొందుపరుపబడ్డాయి 'అలకింపుడీ (అవధరింపుడీ) మహాత్ముమాట" అను మకుటంతో పద్యాలు నడిచాయి ఉదాహరణలు

ధర్మకర్తృత్వ బుద్ధితో ధనికులెల్ల
స్వార్థమును వీడి తమతమ
సంపదలను
ప్రజల కొరకయి వినియోగ
పరచవలెను
అలకింపుడు గాంధీ సుహాత్ము
మాట (సంఘసేవ)

రాజకీయనేత ప్రవచించెనని కాకతమకు లాభమనుచు తలచి తెలిసి సఖ్యత చెలగుదురు సకల మతస్థులు
అవధరింపుడీ మహాత్ము మాట
(ఐకమత్యం)

కాశ్మీరము

పద్యకావ్యం యర్లపల్లి దేవయ్య చౌదరి రచన 56 పేజీలు, రూపాయి ప్రాప్తిస్థానం రచయిత పేర నిడుబ్రోలు గుంటూరుజిల్లా లేదా వేంకటరామా అండ్ కోవారి అన్ని శాఖలు

కాశ్మీర్ దేశాన్ని గురించిన పరిచయకావ్య మిది కాశ్మీర్ కు ప్రయాణముచేసే దారి అక్కడి విశేషాలు, దృశ్యాలు పద్యబద్ధం చేయబడ్డాయి ప్రసిద్ధులైన రచయితలు కనుక చక్కని పద్యశైలితో పుస్తకాన్ని చదివింపచేయగలిగారు శ్రీరంగా కసాన్ యాత్రాస్పెషల్ "అనురైలు బండిలో ఉత్తర దేశయాత్ర చేసివచ్చినఆంధ్రుల్లో రచయితకూడా ఒకరగుటచే ఆప్రయాణపు వివరాల్ని యీ పుస్తకం ద్వారా అందించారు మొత్తానికిగ్రంథం కాశ్మీర్ ప్రయాణ పరిచయ గ్రంథమే గాని కవిత్వపు వైచిత్ర్యాలకు ఆలవాలమైనది మాత్రం కాదు కాని చక్కని శైలిక మతమను శైపుతో దురభిమానము పెంచుచుస్వార్థబుద్ధితో ప్రతుకదలంచువాడు పరిపాలన జేయగలేక దేశమున్ పతితముగా నొనర్చి పలు బాధల కగ్గముసేయు జాతిన్ వెతలొనగూర్చిసద్గతులు లీడ్పడజేయు నరాజక స్థితిన్

తెలుగు సామెతలు

ఆర్యోక్తి సప్తశతిలోని వాల్గు శతకములు రచయిత శిరోమణి నూకల సత్యనారాయణ శాస్త్రి 94 పేజీలు రూపాయి పావలా-ప్రాప్తి స్థానం రచయిత పేర, మదరస్ అయి జాహైస్కూలు మలక్ పేట హైదరాబాద్

దీనిలో 495 పద్యాలలో 6 వందల సామెతలున్నాయి దీని శైలి మృదు మధురమై నీతిబోధకముగా ఉంటుంది దీనికి దిగ్గజములవంటి ఎనమండుగురు మహాకవులు తమ అభిప్రాయముల ఇట్లు తెలిపారు

శ్రీ ఖండవల్లి శ్రీ దివాకర్ల శ్రీ చలమచర్ల గారలు ముద్దుల మూట కడుతూ", వేమన కవితవలె ' 'బాల విద్యార్థులకు పఠన యోగ్యముగా నున్న"దన్నారు శ్రీ దేవులపల్లి శ్రీ కప్పగంతుల, శ్రీ కురుగంటివారలు "పాఠ్య గ్రంథముగా నుండతగినదనియు "భర్తృహరి ప్రతి పదము నందు జ్ఞప్తికివచ్చు" ననియు, ప్రతిగ్రంథాలయమునందు నుండతగినదనియు సభిప్రాయపడిరి శ్రీ మేడేపల్లి శ్రీ చివుకుల శ్రీ సరిపెల్ల శ్రీ విదురు ప్రతి ఆంధ్రుడు ముక్తాహారమువలెకంఠమునధరింపతగిన దనియు, ప్రతి యాంధ్రునియింట నొక్క ప్రతియైన నుండవలె"ననియువచించినారు

ఒక సామెత పద్యం చదివి తేటెత్తం అన్నీ చదివేవరకూ విడువమున సొప్పనిరచన గ్రంథకర్తవద్దనే కాక శ్రీ రామా బుక్కుడిపో సికింద్రాబాదు, ఆంధ్రా బుక్కుహౌసు, హైదరాబాదు జ్ఞానతరంగిణీ కార్యాలయం పికెట్టు సికింద్రాబాదుల్లో కూడా యీ పుస్తకం దొరుకుతుంది మచ్చునకీ పద్యాలు చదవండి

ఎరువు సొమ్ము మనకుబరువున
కగు చేటు తీసిపెట్టుకొనగ తీపు
చేటు వానిలోన వొకటి పడిన
నప్పుల చేటు-తెచ్చి యీయకున్నతిట్ల చేటు

ఇంటి శుద్ధి తెలియు సిల్లాలి జూడంగ పాక శుద్ధి తెలియు
వస్తువారయ నోటిశుద్ధి తెలియు
మాటాడ దొడగంగ చిత్త శుద్ధి
తెలియు పొత్తు నరయ

సందేశం (అద్వైత సంచిక)

మార్క్సిస్టు సిద్ధాంత రాజకీయ మాసపత్రిక 'సందేశం' జనవరి మూడోవారంలో తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురంలో అద్వైతాన్ని గురించి జరిగిన గోష్ఠిలో చదువబడిన పరిసంగ వ్యాసాలతో ప్రత్యేకంగా అద్వైత సంచికగా వెల్వడింది మార్క్సిస్టు ధోరణి ప్రకారం గతి తార్కిక భౌతిక వాద సిద్ధాంతం ఆలంబనంగా భారతీయ తాత్విక ధోరణుల్ని చర్చించడానికి యీ సంచికలోని రచయితలు ప్రయత్నంచేశారు నవీనావసరాల దృష్ట్యా ప్రాచీన పారంపర్యమత సిద్ధాంతాల్ని సమన్వయించడానికిగూడా ప్రయత్నం జరుగకపోలేదు మార్క్సిస్టుల దృక్పథం కొంత విశాలపరిధికి చేరుకుంటున్నదనీ గాడిలోపడి ఆలోచించే గొర్రెదాటు 'సిద్ధాంతాలనుంచి తప్పుకొని 'పక్కచూపులు' చూడడం కూడా నేర్చారనీ యీ సంచిక వ్యక్తం చేస్తుంది. ఈ సంచికలో శ్రీ విద్యాశంకర భారతీస్వామి జగజ్జీవేశ్వరుల తత్వం అద్వైతం), శ్రీ ఏటుకూరి బలరామమూర్తి (అద్వైత వాదం ఒకవిమర్శ) డా॥ కుప్పా వెంకట్రామశాస్త్రి (శంకరుని మాయావాదం) శ్రీ త్రిపురనేని వెంకటేశ్వరరావు (శంకరాద్వైతం), శ్రీ వాసా రామచంద్రరావు (బుద్ధుని శంకరుని బోధలు- ఆధునికయుగంలో నాటి ప్రాధాన్యం), ఆచార్య బోధ భాస్కర (శంకరాచార్యుడు ప్రచ్ఛన్న బౌద్ధుడేకాదు, ప్రత్యక్షబౌద్ధుడు) శ్రీ పామిలపర్తి సదాశివరావు (అద్వైతవాద సారం దానికొన్ని సాంఘిక ప్రభావాలు) శ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహం (అద్వైతంలోని కొన్ని తాత్విక ధోరణులు ఒక సమీక్ష) శ్రీ కంభంపాటి సత్యనారాయణ (శంకరుని నాటి దేశపరిస్థితి) మున్నగు రచయిత పరిశీలనా వ్యాసాలు చాల విజ్ఞాన ప్రదాలుగా ఉన్నాయి ఈ సంచిక వెల రూపాయిన్నర

ఆంధ్ర ప్రదేశ్‌లో గ్రామ నాయకుల శిక్షణ, ఎరువులు విత్తనాలు, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ఆంధ్ర ప్రదేశ్ సంగ్రహ పాఠం, సమాజవికాసపు ఉద్యమం ప్రజలదే, వ్యవసాయాభివృద్ధి చివరిపుస్తకం ఒక్కటితప్ప మిగిలిన వన్నీ రాష్ట్రప్రభుత్వప్రణాళికాశాఖచే ప్రచురితములు చివరిది కేంద్ర ప్రభుత్వ ప్రచురణ

ద్వితీయ ప్రణాళికగాని అందులోని ప్రధానమయిన ప్రాజెక్టు ప్రాంతానికి ప్రయోజనాల్ని చేకూర్చడానికి ముఖ్యమయినది ప్రజా సహకారం, ప్రజా విశ్వాసం సమాజ వికాసోద్యమం యీ అవసర సహకార విశ్వాసాల సాధనకు మార్గం ఇందుకు కార్యకర్తలు గ్రామనాయకులు గ్రామసేవకులు మున్నగువారు ప్రభుత్వ అధ్వర్యంలో ప్రజా ప్రోత్సాహంతో సాగవలసిన ప్రతిపనికీ ప్రాతిపదికగా ఉన్న సదుద్దేశాల్ని లక్ష్యాల్ని లక్షణాల్ని యీ లఘుపుస్తకాలు వివరించగలవు మహోన్నతము మహావిస్తృతము నైన ప్రభుత్వకృషిని సూక్ష్మంగా వివరించగల యీపుస్తకాలు కరతలామలకాలు ప్రభుత్వకృషిని ప్రజల బాధ్యతల్ని సానుభూతితో తెలుసుకోగోరే ప్రతివారికి అవశ్యపరిశీలనీయాలు ఇటువంటి లఘుపుస్తకాన్ని పార్శ్వ ప్రణాళికల్లో చేర్చడం కూడా మనదేశ పరిస్థితుల దృష్ట్యా ఆలోచింపవలసిన అంశమే

ఈ లఘుపుస్తకాలతోపాటు ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యవసాయ ప్రణాళికలు సోషలిస్టు సమాజం- ప్రజల అభీష్టం రెండవ పంచవర్ష ప్రణాళిక ఆంధ్ర ప్రదేశ్‌లో కమ్యూనిటీ అభివృద్ధికార్యక్రమం అనుకరపత్రాలు కూడా మాకు అందాయి

6 వ సంయుక్త వారము

దీపక్ మహల్
హైదరాబాద్
శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల
Cima

ముత్తన్న పాత్రధారి
శ్రీ తేరాల

## రేపాల జాతరలో "కొత్తగుడి" ప్రదర్శన

జనతా కళామండలివారి
ప్రశంసనీయ కృషి

రేపాల, మార్చి 9 - 'ప్రభుత్వము ప్రజలూ కూడా నవ సమాజ నిర్మాణ కృషికి వీలగు కార్యక్రమాలకు తోడ్పడడం పాల్గొనడం అవసరం ప్రజల్ని కళాకారులు ఉద్బోధించగల ప్రక్రియ నాటక రంగం మన పూర్వ కాలపు రంగస్థలం వలె దృశ్యాలను ప్రేక్షకుల భావనకు వదిలి వర్తులాకార రంగస్థలం ప్రేక్షక జనసమూహం మధ్యగా ఏర్పాటు చేసుకొని తెరలూ, సెట్టింగులు హైరాన లేకుండా నాటక ప్రదర్శనాన్ని తేలికగా ప్రజలమధ్యకు తీసుకుపోయే విధానాన్నిగూర్చి యీనాడు ఆలోచించడంకూడా అవసరం" అని భారతీయ నాట్యసంఘ రాష్ట్రశాఖ సంయుక్త కార్యదర్శి ఐ ఎన్ టి నిర్వాహకుడు రాష్ట్ర సంగీత నాటక అకాడమీ కార్యవర్గ సభ్యుడునగు శ్రీ ఎ ఆర్ కృష్ణన గత రాత్రి 'కొత్త గుడి నాటక ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూఅన్నారు

రేపాల లక్ష్మీనృసింహస్వామిజాతర సందర్భంగా ప్రజల్లో నవచైతన్యము కల్పించడం ఉద్దేశంగా జనతా కళామండలి (సూర్యాపేట) వారు రేపాల గ్రామస్థులు యువకార్యకర్తల సహకారంతో శ్రీ కె ఎల్ నరసింహారావు రచించిన 'కొత్తగుడి' నాటకాన్ని ప్రశంసనీయంగా ప్రదర్శించారు దీనికి పండిత రుద్రదేవ్ అధ్యక్షత వహించారు శ్రీ కె వి ప్రసాద్ స్వాగత వచనాలు చెప్పారు

జనతా కళామండలి ఒక క్రమశిక్షణాత్మకమైన సుశిక్షిత విద్యార్థికుల సమాజం వీరు పోలీసుచర్యకుముందు కూడా రాష్ట్రంలో "గెలుపునీదే" ప్రదర్శించి ప్రజలమన్ననలకుప్రభుత్వాదరానికి పాత్రులయ్యారు తిరిగి యీ కళామండలివారు యిప్పుడు పంచవర్ష ప్రణాళికా ప్రచారానికి ఉద్దేశిస్తూ వ్రాయబడిన 'కొత్తగుడి నాటకాన్ని చేపట్టారు సుశిక్షణ, క్రమశిక్షణగల అమెచ్యూర్ సమాజాలు చాల కొరతగా ఉన్న యీరోజుల్లో జనతా కళామండలి ఒక చక్కని ఆదర్శంగా పని చేస్తున్నందుకు అభినందిస్తూ శ్రీ ఎ ఆర్ కృష్ణన్ గతరాత్రి తన ప్రారంభోపన్యాసంలో ప్రభుత్వం ఇటువంటి నా